ఆంధ్ర సచిత్ర వార పత్రిక



16-11-79
75 పైసలు



డాక్టర్ N.T.రామారావు
నటించు
సత్యసాయి ప్రొడక్షన్స్...
తప్పక చూడండి!
Bachi
శృంగారరాముడు
కలర్
దర్శకత్వం: కె.శంకర్
సంగీతం: కె.వి.మహాదేవన్
తారకరామ
THARAKARAMA

క్రొత్తగా! వేడివేడి వడ్డనలకు ఇగ్లూ హాట్‌ప్యాక్, వండి నాలుగు గంటలైనాసరే ఎంతో కమ్మదనము



ఎంతసేపైనాసరే, 4 గంటలదాకా అప్పటి కప్పుడు వండినట్లు తాజాగా వేడిగా పొగలొస్తూ, రుచిగా కమ్మగా వుంటాయి.

కాలము-ఇంధనము ఆదా

ఇగ్లూ హాట్‌ప్యాక్ వాడితే తిరిగి వేడిచేసి వడ్డించే అవసరంలేదు. ఆ రోజులు పోయినాయి. ఎంతో తీరిక వుంటుంది. ఖర్చు తక్కువగా వంట అవుతుంది. సాధారణంగా తిరిగి వేడిచేస్తే ఆహారంలో సత్తువపోతుంది.

ఇగ్లూ హాట్‌ప్యాక్ సుప్రసిద్ధమైన జనరల్ స్టోర్సులలో కావలసిన సైజులో లభిస్తుంది ఇవ్వాళే ఇగ్లూ హాట్‌ప్యాక్ ఇంటికి తీసుకు వెళ్ళండి. మీకన్నీ లాభాలే. ఇంకా ఎంతో తీరిక కూడా!

ఇదే నిదర్శనము!

ఈ ప్యాక్‌ను రెండు నెలలపాటు వుపయోగించి పరిశోధించి, మద్రాసులో పాకశాస్త్రమునకు సంబంధించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాటరింగ్ టెక్నాలజీవారు చెప్పినది గమనించండి:
"ఇందులో వేడి నిల్వశక్తి చాలా బాగా వుంటుంది తాజాతనము ఎంతమాత్రము చెడదు. 8 గంటల తరువాత కూడా రుచి ఏమీ తగ్గదు. ఇవి చాలా సమర్థవంతమైనవి"

మళ్ళీ వేడిచేయడం అంటూ వుండదు:

ఇప్పుడు వంట త్వరగా చేసుకోండి. కూరలైనా, పులుసైనా, అన్నమయినా సరే, క్రొత్తగా వచ్చే ఇగ్లూ హాట్‌ప్యాక్‌లో పెట్టి మూతపెట్టండి.

IGLOO hotpack


మెటోప్లాస్ట్‌వారి తయారీ

మెట్టూర్ బియర్డ్‌సెల్ లిమిటెడ్

OBM 4897/TC

డిస్ట్రిబ్యూటర్లు:

కోస్టల్ ఆంధ్రప్రదేశ్:	తెలంగాణా:
ఇండియన్ ట్రేడ్ కార్పొరేషన్,	మెస్సర్స్ కృష్ణా ఏజన్సీస్,
11-37-25, చిప్పడివారి వీధి, విజయవాడ-1.	22-4-477, ఎటెబార్ చౌక్, హైదరాబాదు-500002.



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]
శుక్రవారం : 16 11 '79
సిద్ధార్థినామ సం. కార్తీక బ. ద్వాదశి
సంపుటము 73 సంచిక 12
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 00

విషయానుక్రమణిక

చూపుకి అందం కంటికి చలవ

అదే ఐటెక్స్ కాటుక



స్థానికమైన ఉత్తమ తైలముల మూలికల మిశ్రమంతో శాస్త్రరీత్యా తయారైనది ఐటెక్స్.



పెట్రోలియమ్ జెల్లీగాని, మైనం గాని, ఏ విధమైన రంగుగాని చేర్చబడనిది ఐటెక్స్

కళ్ళకు కాంతి, చలవ ఆకర్షణలను కల్పించుటలో సాటిలేనిది ఐటెక్స్.

35 ఏళ్లుగా మీ అపార విశ్వాసమునకు ఒక చిహ్నము ఐటెక్స్.

మీ సౌందర్యమునకు మీ కన్నులే జీవనాడి. దానికి సాటిలేని ఉత్తమమైన కాటుకనే వాడాల. అదే ఐటెక్స్ కాటుక అని వేరే చెప్పాలా?

ARAVIND LABORATORIES MADRAS-600 033

ఎగిరే పిల్లులు!

ప్రపంచంలో 35 రకాల పిల్లులున్నాయట. వీటిలో కొన్ని చాలా అతిశయమైన లక్షణాలు కలవంటివట. అమెరికాలో బాహామా అనే ఓ జాతి పిల్లి తను కూర్చున్నచోటునుంచి వున్నట్టుండి గుప్పున 15 అడుగుల ఎత్తు ఎగిరి అక్కడున్న తన ఆహారాన్ని పట్టేయగలదట. ఇది సుమారు 65 అడుగుల ఎత్తునుంచి కూడ ఠప్పున దూకేయగలదట. వినక్స్ అనే ఓ జాతిని ఫ్లోరా పిల్లి అని అంటారట. ఈ జాతి పిల్లి ఎగిరి పక్షులను కూడా ఒడిసిపట్టుకుని, ఫలహారం చేసేస్తుందట.

పగలని కళ్లద్దాలు!

రష్యాలో ఓ కళ్లజోళ్ల కంపెనీ క్రింద పడ్డా పగలవి, గీతలు కూడా పడని కళ్ళఅద్దాలను తయారు చేస్తోందట. ఈ కంపెనీ ఉక్రేనియన్ నగరానికి చెందినదట. ఈ కళ్లజోళ్లు అప్పుడే అమ్మకానికి వచ్చేశాయట. ఈ అద్దాలు మామూలు అద్దాలకన్నా చాలా తేలికట కూడాను.

చేతికి కాలి వ్రేలు!

ఆస్ట్రేలియాలో ఓ యువకునికి ప్రమాదంలో చేతి బొటన వ్రేలు తెగిపోయిందట. ఆ యువకుని కాలి వ్రేలొకటి కత్తిరించి ఆ చేతికి బొటనవ్రేలుగా అమర్చి డాక్టర్లు ఏడు గంటల ఆపరేషనును సక్రమంగా నిర్వహించారట. కాలికి వ్రేలు లేకపోయినా, చేతికి బొటనవ్రేలు అమరినందుకు అతడు మిక్కిలి సంతోషించాడట.

వింత మాత్ర!

లండను విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ హెట్ అనే ఆయన కన్నేళ్ళ శ్రమపడి, ఓ మాత్ర కనిపెట్టారట. ఆ మాత్ర చెవి వెనుక

సైన్స్ డైరి

భాగంలో అతికించుకుంటే ఆస్త్మా, తలనొప్పి, రక్తపు పోటు మొదలైన రోగాలన్నీ తగ్గుతాయట. మాత్రలు మింగడం, ఇంజక్షనులు చేయించుకోడంవంటివేమీ లేకుండా కేవలం మాత్ర చెవి వెనుక అంటించుకుంటే చాలట. ఆ రోగాలన్నిపోయి, ఆరోగ్యం చిక్కుతుందట. మాత్రలోవి శరీరానికి అంటే జిగురువంటిది కల ఏడంవల్ల మాత్ర ఎంచక్కా ఒంటిని అంటుకుంటుందట.

కడుపునెప్పి భరించలేక విద్యార్థిని ఆత్మహత్య!

తిరుచెంగోడు అనె గ్రామంలో 15 ఏళ్ళ సుశీల అనే విద్యార్థిని స్కూలుకు వెళ్ళి, పరీక్ష వ్రాయబోతూ లంగిమట్టుకు పడిపోయిందట. ఆమెను ఆసుపత్రిలో చేరుస్తే, వైద్యసహాయం అందేలోగానె చనిపోయిందట. పోస్టుమార్టమ్‌లో ఆమె జిల్లేడు కాయలు తిన్నట్టు తెలిసిందట. ఆమెకు కొన్నాళ్ళుగా కడుపునొప్పి వస్తోందని, ఏది ఎన్నిమందులు వాడినా తగ్గలేదని, కనుక జిల్లేడుకాయలు తిని వుంటుందని ఆమె తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారుట.

కుటుంబ నియంత్రణలో మహిళల ముందడుగు!

భారత దేశంలో కుటుంబ నియంత్రణ ఆపరేషనులు చేసుకున్న వారిలో పురుషులకన్నా స్త్రీలే ఎక్కువట. 1978—1979 వార్షిక తేలిన లెక్కలలో జరిగిన మొత్తం 1,77,898 ఆపరేషనులలో 1,48,300 స్త్రీల ఆపరేషనులట.

ఈశ్వర్ అల్లా తేరేనామ్!

ఉదయపూరుకు చెందిన హుస్సేన్‌భాయ్ అనే ఆయన అపూరంతా దండి, ఓ 45 వేల రూపాయలు సంపాదించి, ఆ డబ్బుతో పరమేశ్వరుని ఆలయంకట్టి రాజస్థాన్ రాష్ట్రమంత్రి ఒకరిచేత ఆ ఆలయానికి ప్రారంభోత్సవం చేయించారట. ఈ హుస్సేన్‌భాయ్ విద్యుచ్ఛక్తికి సంబంధించిన శాఖలో ఇంజినీరుగా పనిచేస్తున్నారట.

వ్యభిచారానికి రెండు నెలల శిక్ష!

పరమెత్తి అనే గ్రామంలో 18ఏళ్ల వృశీల అనే ఆమె వీధి గుమ్మం వద్ద నించుని తనకేసి మరోసారి చూసిన వాణ్ణి రమ్మని సౌంజ్ఞచేసి, అతి నిర్భయంగా వ్యభిచారం చేస్తోందట. ఈ వ్యాపారం చేస్తూ, ఓ విటుణ్ణి పిలుస్తూ ఆమె పోలీసులకు పట్టుబడిపోయేసరికి చట్టం ఆమెకు రెండునెలలు జైలుశిక్ష విధించిందట.

కారంలో ఆధిక్యత!

ఆహార పదార్థాలలో ఇంగ్లండుకు చేరినవారు ఎక్కువ తీపి పదార్థాలను వాడతారట. ఫిన్లండుకు చేరినవారు ఉప్పు ఎక్కువ వాడుతారట. పులుసువంటి ద్రవ పదార్థాలను డచ్చివారు, ఇదే రీతిన్నే ఏ కారాలను ఇండియా వాసులు ఉపయోగిస్తారట. చదువరీ భారతదేశంలో మిక్కిలి కారం తినేవారెవరు? వీరీ వీరీ గుమ్మడి కాయ, వీరి పేరేమిటీ!

కప్పల పందాలు!

కాలిఫోర్నియాలో గుర్రపుపందాలలా కప్పలతో పందాలుంటాయట. కప్పలను ఆ పందాల కోసం పెంచుతారట. కప్ప దూకుళ్ల పందెంలో ఏ కప్ప ఎక్కువ దూకితే ఆ కప్పకు బహుమతి యిస్తారట. తవుకేఆఫన్ హెయిజర్ అనే అతను తను పెంచిన కప్పను పందానికి తెచ్చి వదిలితే ఆ కప్ప 19 అడుగుల 8 అంగుళాల దూరం ఎగిరి రికార్డు స్థాపించిందట.

చెత్తలో చేతి గడియారాలు!

విమానం ఒకవూరునుంచి ఒకవూరు చేరాక విమానాన్ని శుభ్రపరిచి, వచ్చిన చెత్తా చెదారాలన్నీ కొన్ని సంచుల్లోపోసి, ఆ సంచులు బయట పారేస్తారట హాంకాంగ్ విమానాశ్రయంలో. అప్పుడప్పుడు తుడిచి, తీసి చెత్త ఎప్పటికప్పుడు సంచుల్లోవేసి, సీలు చేసేస్తూంటారట. ఒకనాడు అలా వచ్చిన చెత్త మామూలు చెత్తకన్నా చాలా రెట్లు ఎక్కువ వుండేసరికి ఆ సంఘంవారికి అనుమానం వచ్చి ఆ సంచుల నన్నిటినీ విప్పదీసి కొయ్యబారి పోయారట. ఆ సంచుల్లో రెండు లక్షల రూపాయల విలువ చేసే చేతి గడియారాలున్నాయట. ఈ విధంగా కుప్పవూడ్చేవారి సహాయంతో అక్కడ స్మగ్లింగ్ వ్యాపారం దివ్యంగా జరుగుతోందట.

సీరియల్

ప్రేమపాశం

శ్రీమతి ప్రమీలా జనార్దన్

(గత సంచిక తరువాయి)

యే కారణం లేకుండానే జానకి ఇంటినుండి వెళ్ళి పోయిందంటే పోలీసు డిపార్టుమెంట్ నమ్మడం లేదు. "ఆమె కనిపించిన తర్వాతగాని అసలు రంగు బైట పడదు" అన్నాడు ఎస్. ఐ.

రెండవ రోజు విధిలేక హాస్పిటల్‌కు వెళ్ళారు కాని యేమీ చెయ్యలేక పోతున్నారు మనోహర్, శాంతి.

పోస్టుమాన్ తెచ్చిచ్చిన కవర్ను తీసుకొని చూస్తూ "శాంతి, ఇదిగో మీకు లెటర్ వచ్చింది" అంటూ యెదురుగావున్న శాంతి చేతికిచ్చాడు.

కవరు చింపిన శాంతి కండ్లు మెరిశాయి. 'ఇది జానకి వ్రాతే.' ఆమె ఆనందానికి అంతులేదు. చదవకుండానే మనోహర్ దగ్గరికి పరుగు పడకతో వెళ్ళింది.

"జానకి లెటర్ వ్రాసింది."

అన్యమనస్కంగా పరీక్షచేస్తున్న పేషెంట్‌ను అలాగే వదిలి శాంతి చేతిలో లెటర్ తీసుకున్నాడు మనోహర్.

శాంతీ,

ఈ లెటర్ చేరేటప్పటికే, నే నెమైపోయానోనని చాలా దిగులుపడి వుంటారు. నన్ను వెతికి వుంటారు. ఇలా యెందుకు పోయిందని అనుకుంటూ బాధపడతుంటారు. విసుక్కుంటుంటారు. ఔనా?

ఏ కారణంగా నేను వెళ్ళి పోయానని నీవు బాధ పడతావనే ఈ లెటర్ వ్రాయడం. నేను చీరలు, కొంత డబ్బు తీసుకెళ్ళానని మీకు తెలిసే వుంటుంది.

శాంతీ, నేను వెళ్ళడం ఒకరి మీద కోపంతో కాదు నాకు, కావాలనిపించినదాన్ని పొందడం కోసం. ప్రశాంత జీవితాన్ని వెతుక్కుంటూ పోయే నా కోసం మీరు విచారించవద్దు. 'ఆయన'కి కూడా ఈ విషయం చెప్పు.

ఇక నా గురించి దిగులు తగ్గిందిగా. వుంటానిక,

ఇట్లు,
జానకి.

కవరుమీద ముద్ర చూస్తే అది ఈ వూళ్ళోనే విన్న పోస్టు చేసినట్లు తెలిసింది.

ఆ లెటర్ భయాందోళనలు తగ్గించింది కాని, ఆవేదన నధికం చేసిందిద్దరికీ. శూన్యంలోకి చూస్తూ కూర్చున్నారు కొద్దిసేపు.

* * *

విజయ్ అమెరికా వెళ్ళేందుకు పాస్ పోర్ట్స్ వచ్చాయి. ఇంకా రెండు నెలల కతడి ప్రయాణం.

శాంతి ఆనంద మంతా ఇంతా కాదు. తన తల్లి కాబోతున్నదని తెలిసినప్పుడు కూడా అంత ఆనందం కలగలేదు.

"విజయ్, నీ జ్ఞానాన్ని ఇనుమడింప చేసుకొని, మన దేశ ఔన్నత్యానికి వుపయోగించి, పెద్ద ఇంజనీరుగా పేరు ప్రఖ్యాతులు గడించాలి." పసిపిల్లాడిలా అతడి వీపు నిమిరి శిరసును ముద్దిడుకుంది.

"ఆంటీ" విజయ్ కండ్లలో నీళ్ళు తిరిగాయి.

"నీవల్లే ఇంత వాణ్ణయ్యాను. నీ రాక మా జీవితాలను మార్చేసింది. నీలో మంచితనమే లేకుంటే మే మెంత హీనంగా బ్రతికేవాళ్ళమో నాకు తెలుసు."

"విజయ్..." విట్టూర్చింది.

"జానకీదేవి మనమధ్యే వుండి వుంటే నేనూ అలాగే అనుకొని సంబర పడేదాన్ని. అది నిత్యం మనసును తొలుస్తున్న బాధ కాని ఈ పరిస్థితిలో కూడా నన్ను మీరు

జరిగినకథ 11. తోట డాకర్ను కొడుకు విజయ్ బలవంతము చేయగా భార్య జానకికి ఆపరేషన్ చేసి ఆమెను కాపాడిన డాక్టర్ మనోహర్‌కు డాక్టర్ శాంతి వల్ల మారిన తన వైవాహిక జీవితం గుర్తుకొస్తుంది. తన జీవితం తనవారి ఉన్నతికి పునాది కావాలని అనుకొన్న శాంతి, వాళ్ళ అవహేళనలకు గురౌతుంది. మనోహర్‌ను అపార్థం చేసుకొన్నానని బాధపడి, అతనికి క్షమాపణలు చెప్పుకోటానికి వాళ్ళ ఇంటికి వెళ్తుంది. అక్కడ మనోహర్ జానకిని హింసించటం చూచిన శాంతి అతనిని అసహ్యించుకుంటుంది. అపుడు అతడు జానకి వెనుకటి వృత్తాంతము ఆమెతో చెప్తుంటాడు. తన తల్లిదండ్రులను ఎదిరించి మేనమామ కూతురు జానకిని పెళ్ళి చేసుకొంటాడు మనోహర్. కట్నం లేదనీ, తన కొడుకుకి అత్తవారింట జరగవలసిన ముచ్చట్లు ఏవీ జరపలేదనీ మనోహర్ తల్లిదండ్రులు జానకిని హింసిస్తారు. భర్త మనసు అర్థం చేసుకున్న జానకి సహకారంతో శాంతి, మనోహర్‌ల వివాహం జరుగుతుంది. జానకితో కలిసుండటానికే నిశ్చయించుకొని మనోహర్ ఇంటికి వచ్చేస్తుంది శాంతి. ఆ ఇంట్లో జానకి ఒక్కతే, ఆరోగ్యం సరిగ్గా లేకపోయినా అన్ని పనులూ చేయటం చూసి సహించలేక కామాక్షమ్మను పని మనిషిగా నిర్ణయించుతుంది శాంతి. అది చూసి ఒక్క శివయ్య తప్ప అందరూ అసూయ చెందుతారు. జానకితో శాంతి కలిసి మెలిసి ఉండటం చూసి తులశమ్మ బాధపడి, జానకిని దూషిస్తుంది. లలిత, వాళ్ళ స్కూల్లో పనిచేసే నరేంద్రన్ నెవ్వరికీ చెప్పకుండా గుళ్ళో పెళ్ళి చేసుకొంటారు. వాళ్ళకు వారి తల్లిదండ్రుల ఆదరణ లభించక పోవడంతో వేరే కాపురం పెడ్తారు. అన్ని బరువుబాధ్యతలు తీరిపోవడంతో, మనశ్శాంతికోసం ఇంట్లో నెవ్వరికీ చెప్పకుండా కొంతమంది భక్తులతో కలిసి తిరుపతి సమీపంలో వున్న ఆశ్రమానికి వెళ్ళింది జానకి.

అభిమానిస్తున్నారంటే నాకు చాలా సంతోషంగా వుంది బాబూ...''

యెంత సంతోషకరమైన వార్తైనా వాళ్ళ సమితానందింప చెయ్యలేక పోతున్నది జానకి నిష్క్రమణ.

పోలీసు రిపోర్ట్ వల్ల ఫలితం లేక పోయింది. యెన్నిచోట్ల వెదికినా నిరాశే యెదురయింది.

'ఆమె యెక్కడున్నదో! యేంచేస్తున్నదో!' నన్న ఆలోచన రోజులు గడిచినా, యెవర్నీ వీడలేదు.

ఒకవైపు పుట్టబోయే పాప గురించి ఆలోచన్లు, మరోవైపు జానకిని గురించిన



ప్రేమ పాశం

దిగులుతో శాంతి హాస్పిటల్లో ఇదివరకులా చురుగ్గా పని చెయ్యలేక పోతున్నది.

"డెలివరి అయ్యేవరకు మరో డాక్టర్ని పెట్టుకుందాం. నీవు రెస్ట్ తీసుకో." అన్నాడు మనోహర్.

"అంత చేతగానప్పుడు అలాగే చేద్దాం లెండి." అంది.

"మనూ, ఈ వయసులో ప్రెగ్నెంట్ అయ్యానంటే అందరూ వింతగా చూస్తున్నారు." చూచాయగా చుట్టుపక్కల వాళ్ళ మాటలు విన్న శాంతి భర్త ముందు అప్పుడప్పుడు బాధ పడుతుంటుంది.

"యెవరేమనుకుంటే మనకెందుకు? తెలియని వాళ్ళనుకొనే మాటలు పట్టించుకో కూడదు." అన్నాడు మనోహర్.

"ఈ వయసులో డెలివరి కష్టమౌతుందంటారు. బేబి పుట్టి నేనుపోతే ..." అనుమానం, భయం.

"ఛ, యేమిటా మాటలు? డాక్టరువై యుండి యేమిటి ఆలోచన. పూర్వంలా భయపడాల్సిన రోజులు కావివి." ధైర్యం చెప్పాడు.

"డాక్టర్లు దేవతలు కాదు."

"శాంతీ, నీకేం భయంలేదు. పిచ్చిగా ఆలోచించకు. ఇలాంటి సమయంలో ఆనందంగా వుంటేనే బిడ్డ ఆరోగ్యంగా వుండేది..."

"నిజమే. నాకూ ఆనందంగా వుండాలనే వుంది. కాని జానకి కనిపిస్తే కాని అది సాధ్యం కాదనిపిస్తున్నది..."

"శాంతీ, ఘటనా ఘటనలు మనచేతిలో లేనప్పుడు మనమేం చెయ్యగలం? మనసు రాయి చేసుకోక తప్పదు." ఓదార్చే అతడి హృదయంలో అంతులేని ఆవేదన వుందని ఆమెకు తెలుసు.

జానకి కోసం కూతురలా బాధపడుతుంటే కమలమ్మకు చిత్రమనిపించేది మొదట. రాను రాను ఆమె మనో నిర్మలత అర్థమై, గతం గుర్తొచ్చి, సిగ్గు పడేది.

నీరసంగా వున్న కూతుర్ని ఒకటి రెండు సార్లు బలవంతంగా తమ ఇంటికి తీసుకెళ్ళింది.

కిరణ్ ఉత్సాహంగా కబుర్లు చెప్పేవాడు.

"అక్కా, నీ వాడు డబ్బు విషయంలో స్ట్రిక్ట్‌గా వుండబట్టే తొందరగా వుద్యోగంలో చేరి తొందరలో పెద్ద పోస్ట్‌లో వుండగలిగాను." అంటాడతడు.

అతడి కిప్పుడు ఇద్దరు పిల్లలు కూడా.

* * *

"దైవ చింతనలో కాలం వెళ్ళబుచ్చాలనుకున్న నీ భార్య శరీరమే ఇక్కడ వుంది కాని మనసు నీ చుట్టే తిరుగుతున్నది. ఆదిలోనే ఆ విషయం గ్రహించిన నేను ఆమెను గృహోన్ముఖురాలిని చెయ్యాలనుకున్నాను. కాని ఆమె వదల్లేదు. ఒక రకంగా ఆమె నామె పరీక్షించుకున్నది. పరీక్షలో ఓడిపోయింది. అందుకు కారణం ఆమె ప్రయత్న లోపం కాదు. భగవద్భక్తి లేకపోవడం కాదు. కోరికలు చంపుకోలేక పోవడం. ఆమె మనసు పరిపక్వత చెందలేదింకా. ఆమె ఇక్కడే వుంటే కొద్ది రోజుల్లోనే మృత్యువు వాత పడడం ఖాయం. అసంతృప్తితో మరణించడం ఇష్టంలేకే నీకీ లేఖ వ్రాస్తున్నాను. ఆమె కీలేఖ విషయం తెలియదు. నీవు వెంటనే వచ్చి ఆమెను తీసుకెళ్ళేది." అంటూ స్వాములవారు వ్రాసిన లేఖను చాలా సార్లు చదువుకున్నాడు మనోహర్.

అతడికి జానకి జీవించి వున్నదని తెలిసి చాలా సంతోషంగా వుంది.

"శాంతీ, అనవసరంగా నువ్విన్నాళ్ళు దిగులు పడ్డావు" అన్నాడు సంతోషాతిశయంతో.

"మీరు పడలేదు." నవ్వుతూ అని "జానకి ఆరోగ్యం బాగా లేదని కూడా వ్రాశారు. తొందరగా బయలుదేరండి" తొందర పెట్టింది. అతడితోపాటు విజయ్ కూడా బయలు దేరాడు.

* * *

నేలమీద నీరసంగా పడుకొని యేదో ఆలోచిస్తున్నట్టుగా చూస్తున్న జానకి అడుగుల సవ్వడి విని దృష్టి మరల్చి చూసి చకితురాలయ్యింది.

"మీరా?" ఆమె కండ్లలో కాంతి రేఖలు విరిశాయి.

"యెలా వచ్చారిక్కడికి?" లేచి కూర్చోవాలని ప్రయత్నిస్తున్న ఆమెదగ్గరకు వచ్చి లేపి కూర్చో పెట్టాడు మనోహర్.

"నీ మనసు పిలిస్తే వచ్చాడమ్మా." స్వామి వారు నవ్వుతూ అన్నారు.

చూసింది.

"ఎందుకమ్మా నిన్ను నీవు వంచన చేసుకుంటావు? నీ మనసు నీ భర్త సమక్షాన్ని కోరుతుంది. భగవధ్యానానికి అది ద్వితీయ స్థానం.

ఈ ఆశ్రమం ప్రశాంతతకోరే ప్రతి ఒక్కరికీ ఆశ్రయమిస్తుంది. కాని ఆశ్రయం కోరి వచ్చినవాళ్ళు తమకేం కావాలో తెలుసుకోలేక అస్థిమితంగా వుంటే చూస్తూ వూరుకోదమ్మా..."

ఆమె ఇక్కడికి వచ్చిన రోజే ఆమెను కొద్ది క్షణాలు పరీక్షగా చూసి "కొన్నాళ్ళు వుండి వెళ్ళమ్మా" అన్నాడు.

అందుకామె ఒప్పుకోలేదు. "నేను వెళ్ళేందుకు రాలేదు స్వామీ" అంది.

ఆ తర్వాత అతడేం మాట్లాడలేదు కాని దిగులుగా ఏదో పోగొట్టుకున్నదానిలా కనిపించే ఆమెను అప్పుడప్పుడు పరిశీలనగా చూసేవాడు. చివరకామె పది రోజులనుండి పూజా కార్యక్రమంలో కూడా పాల్గొనలేని స్థితికి వచ్చింది.

నాలుగు రోజుల క్రిందట "మీ ఆయనేం చేస్తుంటాడు?" అని అడిగాడు.

ఆమె చెప్పింది.

"డాక్టరా! ఇకనేం? ఒంట్లో బాగా లేదుగా. కొన్నాళ్ళు చికిత్స చేయించుకోనిరా" అన్నాడు.


'వెళ్ళను స్వామీ. నేను బ్రతికీ చేసేదేమీ లేదు,' అంది విరాసక్తిగా.

"ఏం అతడు నిన్ను హింసిస్తాడా?"

"లేదు లేదు. అతడు నన్ను దేవతలా చూసుకుంటాడు. అతడి హృదయం నవనీతం. కలలో కూడా నన్ను చీత్కరించబోడు—" అతడి గురించి చెప్తున్నప్పుడు ఆమె గొంతులో సంతోషం తొంగిచూస్తున్నది. అతడి పేరు మీద నర్సింగ్ హోమ్ వున్నదీ చెప్పింది. దాని ఫలితమే ఈనాడు వీళ్ళ ఆగమనమని గ్రహించలేని మూర్ఖురాలు కాదు జానకి.

"నీవు తప్పకుండా మళ్ళీ ఇక్కడికి వద్దుగానివమ్మా. నీకిప్పుడు ఈ ఆశ్రమం ప్రశాంతత నివ్వలేదు. నీ మనసుకు భవబంధాలపై విరక్తి కలగలేదు. నీ వాళ్ళతో నీవింకా కొద్దికాలం గడుప..."

'తన మనస్థితి వతడెలా గ్రహించాడు!' ఆశ్చర్యంగా చూస్తుంటే, ఆమె అనుమానం గ్రహించిన వాడిలా అన్నాడు. "కోరుకున్నది లభ్యం కాగానే కలిగే ఆనందం ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది."



స్వామివారికి నమస్కరించి ముగ్గురూ అక్కడినుండి బయటికి వస్తుంటే ఆ ఆశ్రమం యెంతో అందంగా, మరెంతో పవిత్రంగా అనిపిస్తుంటే స్వామి వారి మాటలు గుర్తొచ్చాయి మనోహర్, విజయ్ లకు.

ఇక్కడికి రాగానే పదినిమిషాలు స్వామి వారి కోసం అటు ఇటూ తిరిగినా, దాని అందాన్ని చూడలేక పోయారు. ఆ ప్రదేశం గురించి యేమీ అనుకోలేక పోయారు. అప్పుడు వారిద్దరి మనసుల్లో 'జానకి యెలా వుందో! యెక్కడున్నదో!' నని ఒక్కటే ఆలోచన

ఆమెతో బయటికి వస్తున్నప్పుడు కాని మనసు దీన్ని గురించి పట్టించుకోనివ్వలేదు.

స్వామివారి మాటల అంతర్యం అనుభవ పూర్వకంగా తెలిసినట్లయింది ఇద్దరికీ.

*　　*　　*

యేన్నాళ్లుగానో కాంతి కోల్పోయిన ఇల్లు జానకి రాకతో మళ్ళీ కళకల లాడుతున్నది.

ఆమె బాగా కోలుకోకపోయినా లేచి కూర్చొని మాట్లాడ గలుగుతున్నది.

"శాంతీ, నీ డెలివరీ టైముకి నేను బాగా తిరుగుతాను" అంటుంటుంది.

శాంతికిప్పుడు చాలా సంతోషంగావుంది. విజయ్ అమెరికా వెళ్ళే రోజులు దగ్గర పడుతున్న కొద్దీ అతడికి కావల్సిన వస్తువులు కొనేందుకు రోజూ షాపింగ్‌కు వెళుతున్నది అతడితో పాటు.

"ఇన్ని యెందుకు అంటే?" అని అతడంటే, "నీవు పై చదువు చదివేందుకు ఇతర దేశానికి వెళుతున్నావు. దానికి తగినట్లు అన్నీ వుండాలి" అంది.

తల్లి వచ్చిన వార్త తెలియగానే స్వర్ణ కూడా రావడంతో ఇక ఆ ఇంట్లో నవ్వుల పువ్వులు పూస్తున్నాయి.

స్వర్ణ నాలుగు రోజులుండి వెళ్ళిపోతానంటే "విజయ్ వెళ్ళే వరకు వుండు" అన్నారందరూ.

"జానకి, ఇన్నాళ్ళు ఇల్లెంత బోసి పోయిందో తెలుసా? మళ్ళీ ఇలా వుంటుం దనుకోలేదు." అన్న మనోహర్ మాటలు ఆమె కమితానందాన్ని కలిగించాయి.

కామాక్షమ్మకు చెప్పి రోజుకో పిండి వంట చేయించి శాంతికి బలవంతం చేసి పెట్టేది.

ఆనందంగా రోజులు దొర్లిపోతుంటే వినిమిది నెలలు పూర్తయినా వుత్సాహంగా పని చేసుకు పోతున్నది శాంతి.

*　　*　　*

"డాక్టర్, రూమ్ నెంబరు త్రీలో పేషెంట్ స్థితి ప్రమాదంగా వుంది." పరుగెత్తుకొంటూ వచ్చింది నర్స్.

శాంతి గబగబ పైకి వెళ్ళింది.

నిన్న ప్రొద్దున వచ్చిన కేసది. మామూలుగా కాన్పు కాకపోతే బిడ్డను ఆపరేషన్ చేసి తీశారు. అంతకు ముందే ఆమె యేదో జబ్బుతో బాధపడుతున్నదని ఆమెను చూడ

గానే అనిపించింది. కొన్నాయి బయట పడు తుందనుకోలేదు. ఇంత వరకు డాక్టరు దగ్గరికే వెళ్లలేదట. వాళ్ళ నిర్లక్ష్యానికి కోపం వచ్చి బాగా చీవాట్లు పెట్టింది కూడా.

అరగంట తర్వాత పేషెంట్ రూమ్ నుండి బయటికి వచ్చినశాంతి "అమ్మయ్య" అనుకుంది.

"ఇంక భయం లేదు కదమ్మా." ఆ పేషెంట్ తల్లేమో, ఆత్రంగా అడిగింది.

"గండం గడిచినట్టే. కాని రెండు మూడు నెలలు జాగ్రత్తగా చూసుకోవాలి. పాలు, పండ్లు, బలమైన అహారం ఇవ్వాలి" అంది.

"శాంతీ, యెలావుందా పేషెంట్ ?" అక్కడికి వచ్చాడు మనోహర్.

"షి ఈజ్ ఆల్‌రైట్." అని "నాకు బాగా ఆకలిగా వుంది. రండి భోజనం చేద్దాం. క్యారియర్‌వచ్చి చాలా సేపయింది." అంటూ ముందుకు నడిచి క్రిందికి దిగ బోతున్న శాంతి మెట్లవంక చూడకుండా మొదట మెట్టు చివర కాలు పెట్టడంతో జ్రరున జారి "అమ్మో" అని కేకపెట్టి దొర్లుతున్న ఆమెను పట్టుకోవాలని తొందర తొందరగా మెట్లు దిగినా పట్టు కోలేక పోయాడు మనోహర్.

మెట్ల చివర వెల్లకిలా పడిన శాంతి "శాంతీ." అంటూ కుదించినా పల కక్కుండా, అతడి వైపలాగే చూస్తున్న ఆమె కండ్లు క్షణం అటు ఇటు చలించి ఆగిపోవడం అతడు గమనించనే లేదు.

అప్పటికే జనం చుట్టూ పోగయ్యారు.

మనోహర్ తొడమీదవున్న శిరసును మెల్లగా క్రింద పెట్టాడు విష్ణువర్ధన్.

మనోహర్ ఆమె కండ్లవంక భయంగా చూస్తూ "శాంతీ, చూడవద్దు. అలా చూడొద్దు. లే శాంతి లే. భోజనం చేద్దాంరా." అన్నాడు.

విష్ణు అతడి భుజంమీద చెయ్యివేశాడు.

"డాక్టర్, శాంతి మనకింకలేరు..."

"శాంతి లేదా ?" అతడు భయంకరంగా నవ్వుతూ ఆమె దెసచూసి. సడన్‌గా నవ్వు ఆపి రాయిలా కూర్చుండి పోయాడు.

తెరేసిన ఆమె కండ్లను చూస్తున్న అతడు నిలువెల్లా వణికి పోతున్నాడు. అతడి మెదడులో యేవో శబ్దాలు. చుట్టు ప్రక్కలవారి మాటలేమీ అతడికి విని పించడం లేదు.

కొద్దిసేపటి తర్వాత విష్ణు ఆమె కనురెప్పలను మూసి, 'డాక్టర్, ఇక్కడి నుండి అవతలికి తీసుకెళ్దాం." అన్నాడు.

అతడు పలకలేదు. ఆమె వైపింకా అలాగే చూస్తున్నాడు.

నర్స్ సహాయంతో విష్ణుయే ఆమెను ప్రక్కగదిలో పడుకోబెట్టి వచ్చి శిలలా నిల్చున్న మనోహర్‌ను మరోగదిలోకి తీసు కెళ్ళాడు. అతడి చూపులు, వాలకం విష్ణును కలవర పెడుతున్నాయి.

అరగంట కల్లా వూళ్ళో కావల్సిన వాళ్ళందరూ వచ్చారు.

"శాంతీ, యేమిటీ ఘోరం ? ఇది చూసేందుకేనా నేనిక్కడికి వచ్చింది ?" జానకి బాధ కంతులేదు.

"నా బిడ్డకు ప్రాణదానం చేసిన ఆ తల్లి పండంటి పాప నెత్తుకొని పదికాలాల పాటు చల్లగా వుండాలనుకున్నాను. దేవుడెందుకిలా చేశాడు ?" ఆమె చివరగా ట్రీట్‌మెంట్ చేసిన తల్లి కూడా విపరీతంగా బాధ పడు తున్నది.

యెవరి బాధ, కన్నీళ్ళు చూడలేని లోకాలకు వెళి పోయిన శాంతి తన మనోహరుడు పిచ్చివాడయ్యాడని కూడా తెలుసు కోలేదు.

* * *

"కాఫీ తీసుకోండి" జానకి కాఫీ కప్పు తెచ్చి అతడి ముందు పెట్టింది.

"శాంతీ, కమాన్ కాఫీ తీసుకుందాం." మనోహర్ కప్పు పట్టుకొని ఆమెకోసం యెదురు చూస్తున్నాడు.

శాంతి పోయిన నాలుగు రోజులగా అతడు కాఫీ కూడా తీసుకోడం లేదు. అతడి లోకం శాంతి తోడిదే. ఆమెలేని ఈ ప్రపంచంలో అతడి మనసు లేదు. శాంతి మరణించిందని అతడి ముందెవరైనా అన్నారంటే చావబాదుతాడు. "చూశావా శాంతీ, నీవు వచ్చిపోయావట. పాడుకూతలు కూస్తున్నారు." అంటూ యేడుస్తాడు.

"యెన్నాళ్ళిలావుంటారు ?" యేడుపు నాపు లేక పోయింది జానకి.


"అరె, యెవరు నువ్వు ? యెందుకేడు స్తున్నావు ?" దగ్గరగావచ్చి అనునయంగా అడిగితే హడలిపోయింది.


"నన్ను ... నన్ను కూడా మరిచారా ? భగవాన్, యేమిటీ పరీక్ష ?"

"మీకు కావల్సిన దాన్ని. మీరు యేమీ తినకుండా తాగకుండా వుంటే నాకు బాధగా వుండదూ ?" బలవంతంగా గొంతు పెగుల్చుకుంది.

హాయిగా నవ్వాడతడు.

"నే నెందుకు తినను ? యెందుకు





అందరికి అందుబాటులో వుండే ఎమల్షన్ పెయింట్
asian paints
SUPER
DECOPLAST
ఇంటా,
బయటా
రంగుల శోభ
ఏషియన్ పెయింట్స్
సూపర్
డెకోప్లాస్ట్

ప్రేమ పాశం

తాగను? శాంతి ఆపరేషన్ థియేటర్‌లో వుంది ఆమె రాగానే ఇద్దరం భోజనం చేస్తాం." అతడి ధోరణి అలాగే సాగి పోతున్నది.

* * *

అతడొకనాడు చెప్పా చెయ్యకుండా ఇంటి నుండి వెళ్ళిపోయాడు

అందరూ ఆందోళన పడుతుండగా నర్సింగ్ హోమ్ నుండి మనోహర్ అక్కడికి వచ్చాడని ఫోన్ చేశాడు విష్ణు.

విజయ్ పిలుచుకొచ్చేందుకు వెళ్ళినా లాభం లేక పోయింది.

"ఇంటికా?" అని నవ్వాడు.

"మా ఇల్లు ఇదే."

"అతడ్ని బలవంత పెడితే అతడి స్థితి మరింత దిగజారి పోవచ్చు. ఇక్కడే వుండ నివ్వు" అన్నాడు విష్ణు.

ఇప్పుడు మనోహర్ ప్రపంచం పూర్తిగా మారింది. ఎప్పుడూ శాంతితో కబుర్లు చెప్తుంటాడు. తమ డాక్టర్లనేమో, గోడలను, కుర్చీలను పరీక్ష చేస్తుంటాడు. అయితే నర్సింగ్ హోమ్‌లో పేషెంట్ల వైపు మాత్రం రాడు. ఎప్పుడూ నలగకుండా దుస్తులు వేసుకుంటాడు. టై కట్టుకుంటాడు. శాంతి అతడి బట్టల విషయం చాలా శ్రద్ధ చూపించేది.

అతడిక్కడికి వచ్చిన తర్వాత తిండి తింటున్నాడు. అది కొంత మేలనిపించింది అందరికీ.

విష్ణు ఎందరో డాక్టర్లకు చూపించాడతడ్ని. కాని వాళ్ళ ట్రీట్‌మెంట్ అతడి స్థితి నే మాత్రం మార్చలేక పోతున్నది.

మెంటల్ హాస్పిటల్లో చేర్పిస్తే వచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోకుండా "శాంతి ఒక్కతే అక్కడ అవస్థపడుతుంది, వెళ్ళిపోతా" నంటూ గోల పెట్టి, పట్టుకోబోయిన వాళ్ళను రిచ్చి రక్కేసరికి, డాక్టర్లు అతడక్కడ వున్నా లాభం లేదని చెప్పారు.

విష్ణు తనకు తెలిసిన ప్రయివేటు డాక్టర్ కుమార్ సహాయంతో నర్సింగ్ హోమ్‌ను నడుపుతున్నాడు.

ముందే అనారోగ్యంగా వున్న జానకి భర్త స్థితికి కుమిలిపోతూ గుండె జబ్బుతో మంచం పట్టింది. ఆమె కాపరేషన్ అవసర మని పరీక్షలవల్ల తెలుసుకున్నారు. కాని విష్ణుకు ధైర్యం చాలడం లేదు. ఆ[illegible] దురో చోటికి వెళ్ళి చేయించుకొనేందుక అంగీకరించడం లేదు.

"నేను బ్రతికి చేసే దేముంది డాక్టర్ చావే నా కిప్పుడు గొప్ప వరం" అంది.

ఆ రోజు ఆమె వూపిరి తీసుకొనేందుకు కూడా అవస్థ పడుతుంటే చూడలేక పోతున్నారు. ఆమె జీవితం ముగింపు కొచ్చిందనుకున్నారు. ఆ సమయంలో కొద్ది క్షణాలాలోచించిన విజయ్ "అంకుల్, ఆపరేషన్‌కు సిద్ధం చెయ్యండి. నేను స్పెషలిస్ట్‌ని పిలుచుకొస్తాను." అంటూ ఆవేశంగా వెళ్ళి తండ్రితో తిరిగి వచ్చాడు.

* * *

గత జీవిత దృశ్యాలు చూసిన అతడు వాస్తవంలోకి వచ్చి, ఆత్రంగా బయటికి వచ్చాడు.

"స్వర్ణా, కల్పనా" అతడి పిలుపులో ఆనందం, అనురాగం వాళ్ళ గుండెల్లో పన్నీటిజల్లు కురిపించాయి.

(40 వ పేజీ చూడండి)

బొమ్మల మహాభారతం — అజ్ఞాత వాసం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



సీరియల్:

సుదూర తీరాలు

పాటిబండ్ల విజయలక్ష్మి

తెల్లవారే, ఒక్కడే వచ్చిన మాధవ్‌ను చూసి అన్నపూర్ణమ్మ శోకాలు పెట్టింది. ఆమెను ప్రశాంతంగా కూర్చోమని చెప్పి జరిగిందంతా, పరమేశం చెప్పిన కధనం, అంతా మాధవ్‌కూ అన్నపూర్ణమ్మకూ పూసగ్రుచ్చినట్లు చెప్పారు. మాష్టారు ఒక్కరోజులోనే ఎంతో డీలాపడి పోయారు విషయం విన్న అన్నపూర్ణమ్మ స్పృహతప్పి పడిపోయింది.

మాధవ్ ఏ భావం వ్యక్తంచేయలేదు పైకి కానీ అతని మనసులో అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయి. మల్లి ఇంత అవివేకంగా ప్రవర్తించిందా? ఎవరో ఒక అనామకుడిని నమ్మి, తనను నమ్ముకున్న వాళ్ళకు ఒక్కమాటైనా చెప్పకుండా అలా వెళ్ళిపోయిందంటే మనసు అంగీకరించడంలేదు కానీ ఆ చేదు నిజాన్ని నమ్మకా తప్పడంలేదు

ఆరోజంతా పిచ్చిపిచ్చిగా తిరిగాడు మాధవ్ కృష్ణాతీరాన గంటలు గడిపేశాడు. ఇంటి నీళ్ళూ లేకుండా పడివుంది అన్నపూర్ణమ్మ ఆ తల్లి శోకాన్ని ఎవరాపగలరు? జీవనజ్యోతిగా చూసుకుంటున్న ఒక్కగానొక్క కూతురు అలాంటి పరువుతక్కువ పని చేసిందంటే ఎంతటి అప్రదిష్ట. ఎనిమిదిగంటల వరకూ తిరిగి తిరిగి యింటికి చేరుకున్న మాధవ్‌కు మల్లి లేని ఇంట్లో అసలు మనుషుల అలికిడి లేనట్లుగా, గాఢాంధకారంగా కనిపించింది ఆరోజంతా ఎవరూ ఏమీ తినలేదు తాగలేదని తెలుసు అలా ఆక్రోశిస్తూ ఎంతకాలం ఉపవాసాలుండగలరు? ముఖ్యంగా పెద్దవాళ్ళు, వాళ్ళిద్దరికీ శక్తి వుండదు. తప్పదు, తనే ధైర్యం తెచ్చుకొని వాళ్లను ఓదార్చాలి

తన కలలు కళ్ల ముందే కరిగిపోయినా, మనసు చిత్రవధ ననుభవిస్తున్నా, మనిషిగా తనకున్న బాధ్యతలను మర్చిపోతే తను మనిషెలా అవుతాడు? నెమ్మదిగా అన్నపూర్ణమ్మగారి వాటాలోకి వెళ్లాడు

కోడిగుడ్డు దీపం ఆ గదికి పూర్తి వెలుగు నివ్వలేకపోతోంది అయినా ఆ చిరువెలుగులో ఆ గదిలో ఎవరూ లేరని తెలిసి ప్రక్క గది గుమ్మం దగ్గిర కెళ్లి,

"అత్తయ్యా! అత్తయ్యా!" అంటూ పిలిచాడు మాధవ్.

సమాధానం రాలేదు మూసిన తలుపుల్లోంచి. మరో రెండుసార్లు పిలిచి,

(గత సంచిక తరువాయి)

ప్రక్కనేవున్న కిటికీ దగ్గిర కెళ్లి కిటికి రెక్క లోపలికి నెట్టాడు. కిటికీలో పెట్టివున్న బుడ్డిదీపం క్రింద పడటంతో అందులో వున్న కిరసనాయిలంతా క్రింద వాలికి ఒక్కసారి భగ్గుమని మండింది. ఆ మంట వెలుగులో—

దూలానికి వేలాడబడివున్న అన్నపూర్ణమ్మ కనిపించింది

"అత్తయ్యా!" అన్న మాధవ్ గావుకేక విని ప్రక్క వాటాలోనుంచి పరుగెత్తుకొచ్చారు మాష్టారు ఉద్వేగంతో తలుపులు పగలగొట్టి లోపల ప్రవేశించి, అన్నపూర్ణమ్మను పట్టుకొని ఉరితాటి నుంచి క్రిందకు దించిన మాధవ్‌కు ఒక్కసారిగా సప్తసముద్రాలూ వెల్లువలై పొంగి తమని ముంచేసిన భావం కలిగింది. అంతవరకూ ఎంతో నిగ్రహంగా బిగబట్టి వుంచిన బాధ కట్టలు తెగిన కన్నీళ్ల ప్రవాహంగా మారి అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని తడిపేసింది

పసిపిల్లాడిలా ఏడుస్తున్న మాధవ్‌ను ఓదార్చడం ఎవరితరమూకాలేదు. భర్త పోయినా ఎంతో గౌరవంగా జీవితాన్ని నెట్టుకొస్తున్న అన్నపూర్ణమ్మ మల్లి చేసిన మతిమాలిన పనివల్ల కలిగిన అవమానాన్ని భరించలేకపోయింది మాధవ్‌తో మంగళప్రదంగా ముడిపడుతుందను కున్న మల్లి జీవితం ముళ్ళకంచెలో చిక్కుకు పోవడాన్ని ఆ మాతృహృదయం సహించలేక పోయింది. అందుకే యింకెవ్వరికి తలెత్తి చూపించ లేక మృత్యుదేవతను స్వయంగా ఆహ్వానించింది.

జరిగిన కధ-3 : స్కూలు మాస్టరు దశరధరామయ్యగారి కుమారుడు మాధవ్ ఓ కంపెనీలో మేనేజర్. వారింట్లో వంట చేస్తున్న అన్నపూర్ణమ్మ కూతురు మల్లిచే మాధవ్ తను వ్రాసిన పాటలు పాడించు కొంటూ పరస్పరానురాగబద్ధులవుతారు. కాని అతని పల్లెటూరి వేషధారణ మాత్రం ఆమెకు నచ్చదు మున్సబుగారు మాధవ్‌ను తన అల్లుడిగా చేసుకోవాలని పథకం వేస్తుంటాడు. మల్లిని మంచి గాయనిగా గుర్తించి తమ పిక్చర్‌లోని పాటలు పాడటానికి, గొప్ప గాయనిగా పేరు ప్రతిష్ఠలు పొందటానికి తనతో మద్రాసు రమ్మని అర్థిస్తాడు మూర్తి. అతని మాటలను నమ్మిన మల్లిక ఆ మరునాటి రాత్రి ఎవ్వరికీ చెప్పకుండా అతనితో వెళ్ళిపోతుంది.

అన్నపూర్ణమ్మ ఆత్మహత్య విషయం విని వూరే కదిలివచ్చింది. మల్లిని తిట్టనివాళ్ళు లేరు. మాష్టారు మౌనంగా కన్నీరు కారుస్తూ వుండి పోయారు. మాధవ్‌ను చూసి సానుభూతిగా మాట్లాడుతూ, మల్లిని నోటికొచ్చినట్లు దూషిస్తుంటే, అది విని భరించడం కష్టంగా వుంది మాధవ్‌కు. కాని అప్పుడు తనేమన్నా వాళ్ళు వినిపించుకోరు. మల్లి చేసిన పనిని ఎవరు సమర్థించినా, వాళ్ళను ఆ వూరివాళ్ళు క్షమించరు అన్నపూర్ణమ్మ మీద జాలితో, అభిమానంతో, ఒక్కొక్కరే వచ్చి పరామర్శించి వెళుతున్నారు మాధవ్‌ను. ఆ పరిస్థితి తట్టుకోలేనిదిగా వుంది మాధవ్‌కు, మాష్టారికి

ఎలాగో ఆవిడ అంత్యక్రియలు పూర్తిచేసి యింటికి చేరిన మాధవ్‌కు కళకళలాడుతూండే ప్రక్క వాటా బావురుమంటూ వుండటం చూసి గుండె తరుక్కుపోయింది

"మల్లీ! ఎందుకు చేశావు మల్లీ యిలా? నీ మాధవ్ కూడా నీకు జ్ఞాపకం రాలేదా? నా ప్రేమలో ఏదో దోషముంది. లేకపోతే నాకు తెలీకుండా నా మల్లి నానుంచీ దూరం కాదు పోట్లాడుకున్నా అయిదు నిముషాల్లో కలిసిపోయి కిలకిలా నవ్వుకునేవాళ్లమే ఈసారి యింక నీయిష్ట ప్రకారమే బట్టలు వేసుకోవాలనే నిర్ణయానికి వచ్చి, శనివారం ప్రొద్దుటే నీముందు వాలి,

"ఇప్పుడు దొరబాబులా వున్నావు బావా!" అంటూ తరుకులూను కళ్ళతో నువ్వు నన్ను తృప్తిగా చూస్తుంటే, "అందుకు బదులుగా నాకేమిస్తావు మల్లీ!" అని నిన్నేడిపించాలని ఎన్నెన్నో వూహల్లో తేలిపోయిన నాకు, యిప్పుడే ఆ యిన్‌స్పెక్షన్ రావాలా? తప్పనిసరిగా నేను ఆగిపోవలసిరావడంతో ఎక్కడలేని నీరసం ముంచుకొచ్చి, క్లుప్తంగా వచ్చే వారమొస్తానని లెటర్ వ్రాశాను. కానీ నా మనసెంత నిరుత్సాహంగా వుందో, నేనెంత బాధపడ్డానో తెలుసుకోగల శక్తి నీ హృదయానికి వుంటే, నువ్విలాచేస్తావా మల్లీ! నేను శనివారమే వచ్చివుంటే నువ్వలా వెళ్ళి వుండే దానివి కాదు అత్తయ్య యిలా అకాల మృత్యువు నాశ్రయించేది కాదు ఇంతకీ యిదంతా నా దురదృష్టం మల్లీ!

నిన్ను యిల్లాలిగా పొందే భాగ్యం నాకు లేదు నాకు ప్రపంచమే శూన్యంగా తోస్తోంది మల్లీ! నువ్వులేని పల్లెకు వారం వారం ఎలా రాను? ఏ శక్తి నన్ను రప్పించగలదు! నీచుట్టూ ఆశాలత అల్లుకొని నీరుపోసి పెంచుకున్న నన్ను ఎలా బ్రతకమని వెళ్ళిపోయావు?" ఆలోచనలతో తల వేడెక్కిపోతూంటే, ఆరుబయట మంచంమీద వెల్లకిలా పడుకొని శూన్యంలోకి చూస్తున్న మాధవ్ కళ్ళనుంచీ జారిపోతున్న వెచ్చటి కన్నీరు చెవి ప్రక్కగా జారి ఒత్తైన క్రాపులో కలిసి యింకిపోతున్నాయి. అలా అయోమయావస్థలో అర్థంకాని బాధలో ఎంతసేపున్నాడో మాధవ్‌కే తెలియదు.

తండ్రి వచ్చి ప్రక్కన కూర్చుని కన్నీర

తుడిచేవరకూ తేరుకోలేదు. వులిక్కిపడి లేచి చూమన్నాడు కర్చీఫ్‌లో ముఖం తుడుచుకుంటూ.

పైపంచెతో కళ్ళు తుడుచుకుంటూ వణుకుతున్న గొంతుతో మెల్లగా అన్నారు దశరథరామయ్యగారు.

"బాబూ! పోయిన వాళ్ళతో మనమూ పోలేము. బ్రతికున్నవాళ్ళకు బ్రతుకు బాధ్యతలు నెరవేర్చక తప్పదు. పూర్ణమ్మ ఏబాధా చూడకుండా వెళ్ళిపోయింది. ఇన్నాళ్ళూ నా తోబుట్టువు లాగే ఈ యింటికి వెట్టిచాకిరీ చేసింది. ఆమె తీపి గురుతుగా మిగిలింది మల్లి. అది ఎక్కడున్నా సుఖంగా వుందా లేదా తెలుసుకోవలసిన బాధ్యత మనమీద వుంది. నువ్వు పట్నం వెళ్ళి వెంటనే ఓ వారం పదిరోజులు శలవుపెట్టి, మద్రాసు వెళ్ళిరా. మల్లి మంచిచెడ్డలు విచారించు. సుఖంగా వుంటే ఏ గొడవాలేదు. ఒకవేళ... ఒకవేళ అది బాధలు పడుతుంటే మట్టుకు వెంటనే నీవెంట బెట్టుకురా మధూ! అది నువ్వు చెయ్యవలసినది కాదు. మనల్ని లెక్క చేయకుండా పోయింది. అనుభవించనీ అనే విరక్తిలో అలాగే వదిలి వచ్చేస్తావేమోనని నా భయం. లోకంపోకడ తెలీని అమాయకురాలు. నల్లనివన్నీ నీళ్ళు తెల్లనివన్నీ పాలూ అని నమ్మే గంగిగోవులాంటిది మల్లి. మల్లి మనసులో మాలిన్యంతో వెళ్లిపోలేదు బాబూ! ఆ దుర్మార్గుడు బాగా నమ్మించి తీసుకెళ్లి వుంటాడు" అంటున్న దశరథరామయ్యగారు, మాధవ్ మంచంమీద నుంచి లేచివెళ్ళడం చూసి మౌనంగా కళ్ళు తుడుచుకుంటూ గొణుక్కున్నారు.

మర్నాడే ప్రయాణమైన మాధవ్‌కు, మరోసారి, "మల్లికోసం మద్రాసు వెళ్ళు మధూ!" అని చెప్పే ధైర్యం లేకపోయింది మాష్టారికి. అయినా సూట్‌కేస్ చేతిలోకి తీసుకొని గుమ్మం దిగుతూ దైన్యంగా తనవైపు చూస్తున్న తండ్రి వైపు చూసి చివ్వున చిప్పిల్లిన కన్నీళ్లను తుడుచుకుంటూ,

"మీరు దిగులుపడకండి నాన్నగారూ! నేను మద్రాసు వెళతాను. అదృష్టవశాత్తూ మల్లి సుఖంగావుంటే తిరిగి వచ్చేస్తాను. కానీ ఆమె ... లేదు అలా జరగటానికి వీల్లేదు" అంటూ గబగబా వెళ్లిపోతున్న మాధవ్ వైపు కనుమరుగయ్యేంతవరకూ చూస్తుండిపోయారు దశరథరామయ్యగారు.

కృష్ణాతీరం దాటి బ్రిడ్జి చేరుకున్న మాధవ్‌కు బ్రిడ్జి మధ్యలో ఎదురయ్యాడు పరమేశం. సైకిల్ వేసుకొని విజిలేస్తూ వస్తున్నవాడల్లా మాధవ్‌ను చూసి విజిల్ ఆపి సైకిల్ దిగాడు.

విసురుగా పరమేశం చెంపని ఒక్కటిచ్చాడు మాధవ్.

కళ్ళు గిర్రున తిరిగాయి పరమేశానికి. ధైర్యం తెచ్చుకొని ఉక్రోషంగా,.

"అది ఎవడితోనో లేచిపోతే నన్నెందుకు కొడతావు? మగాడివైతే వాడిని పట్టుకొని కొట్టు." మాట పూర్తికాకముందే పరమేశం చెంపలు అదిరిపోయాయి. చెళ్ళు, చెళ్ళున ఒళ్ళు తెలీకుండా కొట్టాడు మాధవ్. ఆ వెంటనే నీరసం, విసృత్తువ ఆవహించాయి దేహాన్ని.

సందుచూసుకొని సైకిల్ పట్టుకొని పారిపోయాడు పరమేశం.

మౌనంగా అడుగులు ముందుకు వేశాడు మాధవ్. పరమేశం మాటలు చెవుల్లో మారుమ్రోగుతున్నాయి.

"అది ఎవడితోనో లేచిపోతే నన్నెందుకు కొడతావు? మొగాడివైతే వాడిని పట్టుకొని కొట్టు" చెవులు గట్టిగా మూసుకున్నా అవే మాటలు. పరమేశం ఒక్కడేవిటి వూరంతా కోడై కూస్తోంది అదేమాట. ఒళ్ళు కొవ్వెక్కి అది ఎవడితోనో లేచిపోయింది. పరువు ప్రతిష్టలకు భయపడి ప్రాణాలు తీసుకుంది అన్నపూర్ణమ్మ. దానికి పుట్టగతులుంటాయా? కన్నతల్లిని అంత క్షోభ పెట్టింది. అదేం బాగుపడుతుందిలే!!

ఇలా ఎవరి నోటికొచ్చినట్లు వాళ్ళు పేలుతున్నా సహించక తప్పలేదు. కాని పరమేశంమీద చెయ్యి చేసుకున్నాడెందుకు? అసలు కారణం వాడు కనుక.





అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా బొంబాయిలోని వివేక గ్రంథాలయము ద్వారా నడిపే బాలమందిరంలో ప్రభాదేవి లయన్స్ క్లబ్‌వారు ఇటీవల శ్రీ ఎస్. కె. కపూర్ ద్వారా 40 మంది తెలుగు బాల విద్యార్థులకు పలకలు, సంచులు ఉచితంగా ఇచ్చారు. ప్రభావతి లయన్స్ క్లబ్ డైరెక్టర్ శ్రీ ద్వారిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ దేశాయ్ తెలుగువారికి మిక్కిలిగా సేవ చేస్తున్నారు.

సూర్యంగాడికి మల్లిని పరిచయం చేసింది వాడు కనుక, అన్నీ తెలిసీ అంతా రహస్యంగా వుంచింది వాడు కనుక, వాడి కారణంగానే తన మల్లి తనకు దూరమైంది కనుక, ఈ "కనుక" లన్నీ కలిసే పరమేశాన్ని బాదేసే ఆవేశం కలిగించాయి మాధవ్‌కు.

* * *

మద్రాసు చేరుకుంది ఎంబాసిడర్. మల్లి, సూర్యం, కుంతీదేవి, మరో బుద్ధావతారం ప్రయాణం చేస్తున్న కారు. ఓ బంగళాముందు కారు ఆగగానే కుంతీదేవి, సూర్యం, మల్లి దిగారు. వాళ్ళను దింపి, కారు ముందుకుపోయింది.

పరిసరాలను విచిత్రంగా చూస్తూ లోపలి కడుగుపెట్టింది మల్లి. యింటిముందు చక్కటి గార్డెన్ అందమైన రెండంతస్థుల మేడ. పై అంతస్థులో ఒకే ఒక్క గది హాలూ వున్నట్లుంది. ఇంట్లోకెళ్ళగానే స్నానాలు చేసి, టిఫిన్‌చేసి వాళ్ళిద్దరూ కాఫీ తాగుతుంటే తన కలవాటులేదని వాళ్ళు బలవంతాన కొంచెం కాఫీ త్రాగి వాళ్ళు చూపించిన పై అంతస్థులోని గదిలో బెడ్‌మీద పడి హాయిగా నిదురపోయింది మల్లి. 'క్రింద గదిలో సూర్యం పడుకుంటాడు, మనిద్దరం యిక్కడ పడుకుందామని" చెప్పిన ఆ కుంతీదేవి మల్లి దగ్గరకు రానేలేదు. మధ్యాహ్నం రెండు గంటలకు మెలకువ వచ్చి చూసిన మల్లికి ఒక్షణం తనెక్కడ వుందీ అర్థం కాలేదు. నెమ్మదిగా జ్ఞాపకం వచ్చేటప్పటికి తల్లీ, మాష్టారూ, మాధవ్ ఒక్కరొక్కరే గుర్తొచ్చారు. ప్రక్కనే వున్న బాత్‌రూమ్‌లో ముఖం కడుక్కొని క్రిందికి దిగేసరికి, హాల్లో దాదాపు ఒకళ్ళ ఒళ్ళో ఒకళ్ళు కూర్చున్నట్లుగా సోఫాలో ఆనుకొని కూర్చునివున్న కుంతీదేవి సూర్యం సరిగ్గా సర్దుకు కూర్చున్నారు మల్లిని చూసి.

"బాగా నిద్రపట్టిందా? భోజనం రెడీ. నీకోసమే చూస్తున్నాం" అంటున్న సూర్యం మాటలకు ఒక్కక్షణం బిత్తరపోయింది మద్రాసులో దిగగానే 'మీరు' నువ్వులోకి వచ్చేసిందన్నమాట అనుకొని నెమ్మదిగా నవ్వుతూ,

"ఆ! బాగానే నిద్రపట్టింది సూర్యంగారూ! మా బావకు టెలిగ్రాం యిచ్చారా? లేకపోతే అమ్మావాళ్ళు ఖంగారుపడుతుంటారు" అంది మెల్లగా ఎదురుగావున్న సోఫాలో కూర్చుంటూ.

"అబ్బ! బావమీద ఎంత ప్రేమ! అందుకేనా ఆరుగంటలకు పడుకొని రెండుగంటలకు లేవావు. ముందు భోజనం చేద్దాం పద, తీరిగ్గా మాట్లాడు కోవచ్చు తర్వాత" అంటూ ముందుకు వెళుతున్న కుంతీదేవి వైపు విచిత్రంగా చూస్తూండిపోయింది మల్లి.

చిన్నగా నవ్వుతూ లేచి మల్లిక దగ్గరగా వచ్చిన సూర్యం, చేయి పట్టుకొని లేపుతూ,

"కమాన్ డియర్! మరీ అన్నింటికీ అలా అమాయకంగా ముఖం పెట్టకు. పద భోంచేద్దాం. టెలిగ్రాం ప్రొద్దున రాగానే యిచ్చాన్లే డోంట్ వర్రీ!" అంటూన్న సూర్యం మాటలు కొంత యిబ్బంది కలిగించినా, అతను టెలిగ్రాం ఇచ్చానని చెప్పడంతో సంతృప్తిగా అతనివైపు చూసి, మెల్లగా చేయి విడిపించుకుని నవ్వుతూ వెళ్లి టేబుల్ దగ్గర వాళ్లతోపాటు కూర్చుంది. కానీ ఎందుకో ఆ తిండి సహించలేదు. అమ్మ ఆప్యాయంగా పెట్టే పచ్చన్నంలోని రుచి ఆ హోటల్ మెతుకుల్లో ఎక్కడినుంచి వస్తుంది.

పైగా చేప, కోడి వాళ్లు అలా పీక్కుని తింటుంటే, కళ్ళప్పజెప్పి వాళ్లవైపు చూస్తూ కూర్చుంది. అవి తనెప్పుడూ తినలేదు. తనేకాదు తమ యింట్లో, బావ, మాష్టారు యెవ్వరూ తినరు. తినకూడదనికాదుకానీ, ఎందుకో మొదటి నుంచీ అవి తమ యింట్లో వండే అలవాటులేదు. తమకు యిష్టమూలేదు. ఎలాగో కొంచెం పెరుగు వేసుకు తిని భోజనమైందనిపించింది.

"యింక వెళ్ళి హాయిగా నిద్రపో. సాయంత్రం వరకూ నిన్నెవరూ కదిలించరు" అంది కుంతీదేవి.

పైకి వెళ్ళి పడుకున్నదన్నమాటేగానీ మల్లికి నిద్ర పట్టడం లేదు. వాళ్ళ మాటలు చేష్టలు చాలా చిత్రంగా కనిపిస్తున్నాయి. తమ్ముడని చెబుతూ ఆ కుంతీదేవికి ఆ చనువేమిటో సూర్యంతో. వాళ్ళిద్దరినీ అలా చూసినవాళ్ళెవరూ అక్కా తమ్ముళ్ళనుకోరు. పోనీ వాళ్ళెలా పిలిచే తనకెందుకు? బావ వస్తే అన్ని బాధలూ తీరిపోతాయి. తృప్తిగా నిట్టూరుస్తూ ప్రక్కకు తిరిగింది. వాళ్ళు పైకివచ్చినట్లున్నారు మాటలు వినిపిస్తున్నాయి.

"మీ బుజ్జమ్మాయి నిద్రపోయినట్లుంది. ఇక్కడే కూర్చొని రమ్మీ ఆడదామా! క్రింద మరీ గందరగోళంగా వుంది. ఎవరో ఒకళ్ళు రావడం డిస్టర్బ్‌చేయడం" అంటూ గది కానుకొనివున్న హాల్లో ఛైర్ లాగి కూర్చున్నట్లుంది కుంతీదేవి.

"ఓ. కే. డియర్ కుంతీ! యాజ్ యూ విష్!" అంటూ కూర్చుంటున్న సూర్యం వీపున ఒక్కటి చరిచింది కుంతీదేవి.

"లక్షణంగా కాంతిమతి అని నా పేరుంటే దాన్ని కుంతీదేవి అని మార్చావెందుకు?"

ఉలిక్కిపడింది మల్లి. కళ్ళు గట్టిగా మూసుకొని చెవులు హాలు వైపు అప్పగించింది.

"ఎందుకో ఆ మాత్రం తెలుసుకోలేవూ! నీకు మహాభారతం బొత్తిగా తెలిసినట్లు లేదే! నేను సూర్యుడిని. నువ్వు కుంతివి ఆ మాత్రం అర్థం కాలేదా మట్టిబుర్రా!" అంటూ గోముగా యింకా ఏదో మెల్లగా అంటూ ముద్దాడిన చప్పుడు. మల్లికి మెదడంతా మహారణ్యంలా తయారయింది.

"ఛీ! ఏమిటిది? ఎలాంటి మనుషులు వీళ్ళు? మీ బావగారేరంటే, ఆయన రేపొస్తారు. యింకొద్దిగా పని మిగిలిపోయిందట. నీ కోసం మా అక్కయ్యని పంపించమంటే పంపించారని ఎంత నమ్మకంగా చెప్పాడు సూర్యం? వీళ్ళిద్దరి అసలు బాంధవ్యమేమిటో యిప్పుడే అర్థమవుతోంది. ఇంక తను చాలా జాగ్రత్తగా మసలుకోవాలి మనుషుల దగ్గర. తనని అలా మోసంచేసి తీసుకొస్తే వాళ్ళకేమొరుగుతుంది? తనని కూర్చోబెట్టి మేపితే వాళ్ళ కేంటి లాభం? అయినా వాళ్ల వ్యక్తిగత విషయాలతో తనకెందుకు? తన పనేదో తను చూసుకుంటేసరి. ఆ కుంతీదేవి అదే ఆ కాంతిమతి యెంత తియ్యగా మాట్లాడింది రాత్రి. ఇవ్వాళ యెంత నిర్లక్ష్యంగా హేళనగా మాట్లాడుతోంది. తను వాళ్లను తీసుకెళ్లమని ప్రార్థించలేదే! ఆ మాటకొస్తే సూర్యమే బ్రతిమాలి, కన్నీళ్ళు పెట్టుకొని, తనను వప్పించాడు. లేకపోతే తనీ మనుషులతో రావడం జరిగే పనేనా? అయినా తను చాలా తొందరపడింది. అలా రాకుండావుండాల్సింది" మరిచిపోలేని ఆలోచనలు. ఆలోచనలు మనస్సును పట్టి పీడిస్తున్నాయి. ఎంతోసేపటికి అలసిన మనసుకు విశ్రాంతినిస్తూ నిద్రాదేవి కౌగిట చేర్చుకుంది.

(ఇంకా వుంది)

పాటకట్టు

చంద్రం



అయిదు గంటలకి అలారం మ్రోగింది.

రోజూ ఉదయం అయిదింటికి నిద్ర లేవటం అలవాటే భ్రమరాంబకి. అయితే, నిన్ననే కొత్తగా ఈ ఇంట్లో దిగటం వల్ల, సామాన్లవీ సర్దుకొని, నిద్రపోయేటప్పటికి చాలా రాత్రి అయ్యింది. అందుకనే వేళకి మెలకువ వస్తుందో లేదోనని అలారం పెట్టుకొని మరీ పడుకుంది.

బరువుగా కళ్ళు తెరిచి, బద్ధకంగా ఒళ్ళు విరుచుకొని మంచం దిగింది భ్రమరాంబ. తన పతిదేవుడూ, పిల్లలిద్దరూ యింకా నిద్రపోతూనే వున్నారు

రెండు గదులూ చిన్న వరండా వున్న పెంకుటి పోర్షన్ అది ఆ రెండు గదుల్లో ఒకటి వంటకి, రెండోది మిగిలిన అన్నింటికీ. దొడ్లో నుయ్యి వుంది. ఆ నీళ్ళు వాడికేగాని, తాగటానికి పనికిరావు ఇంటికి దగ్గర్లోనే వున్న వీధి కొళాయి నుండి మంచినీళ్ళు తెచ్చుకోవాలి. అద్దె మాత్రం అరవై రూపాయలు ఇంతకుముందు వున్న యిల్లు యింతకన్న సౌకర్యంగా వుండేది కాని, ఆఫీసుకి బాగా దూరమైపోవటం వల్ల యిక్కడికి మారవలసి వచ్చింది

ఒకసారి గదంతా కలయజూసింది భ్రమరాంబ. ఇంటికి మించిన సామాను...అంతా అస్తవ్యస్తంగా వుంది. సర్దటం పూర్తికాలేదింకా అన్నీ ఒక పద్ధతిలో సర్దుకోవటానికి రెండు మూడు రోజులైనా పడుతుంది

పిల్లల ఒంటిమీది దుప్పటి సరిచేసి, పెరట్లోకి వెళ్ళింది భ్రమరాంబ నూతి పళ్ళెం మీద అంట్లు తోమే కార్యక్రమం ముగించింది వాకిలూడ్చి, కళ్ళాపి చల్లి, అందంగా ముగ్గుకూడా పెట్టింది తరవాత ఏంచేద్దామా — అని ఆలోచిస్తుండగా వీధిలోనుంచి కలకలం వినిపించింది. అది మంచినీళ్ళ కొళాయి దగ్గర ఆ ప్రాంతపు మహిళామణులు చేస్తున్న కోలాహలం

పనిమనుష్ని పెట్టుకొనే తాహతు లేనందువల్ల, బిందె పట్టుకొని మంచినీళ్లకి తనే బయల్దేరింది మధ్యతరగతి మహిళ భ్రమరాంబ

అప్పటికే దాదాపు పదిమంది క్యూలో వున్నారు. తనుకూడా వరసలో చేరింది భ్రమరాంబ


పెద్ద వీధినుండి చీలిన చిన్న వీధికి అనుబంధంగా చేరిన పిల్లవీధి అది వీధి చిన్నది కనుక ఇళ్ళు తక్కువగానే వున్నాయ్. అందులోనూ కాస్త కలిగిన వాళ్ళందరికీ ఇళ్ళల్లోనే స్వంత కొళాయి లున్నాయి నూతి నీళ్ళు తాగటానికి వుపయోగపడని వాళ్ళు మాత్రమే ఈ వీధికొళాయి దగ్గర కొస్తారు కావటానికది వీధి కొళాయేగాని, మిగతాచోట్లతో పోల్చుకుంటే యిక్కడ రద్దీ తక్కువ అనే చెప్పుకోవాలి పైగా యింటికి దగ్గర కొంతవరకు మెరుగేలెమ్మనుకుంది భ్రమరాంబ

మరీ అలగా జనంలా అల్లర్లు కొట్లాటలు లేకుండా, వరసలో నిలబడి, వంతులవారీగా పట్టుకుంటే అందరికీ మంచినీళ్లు దొరుకుతాయి ప్రశాంతంగా పని జరిగిపోతుంది

వరసలో వున్నవాళ్ళు తెచ్చిన బిందె నింపుకొని వెళ్ళిపోతున్నారు మళ్ళీ ఖాళీ బిందె తెచ్చుకొని వరసలో నుంచుంటున్నారు

భ్రమరాంబ ముందు ఇంకా నలుగురున్నారు ఆమె వరసలో చేరిన క్షణం నుండి ఆమెను కొత్త మెంబరుగా గుర్తించి, పలకరింపులూ పరిచయాలూ ఎకఎకా కానిచ్చేశారు — పాత మెంబర్లు.

మరొక ఆవిడ బిందె ఎత్తుకొని వెళ్ళిపోయింది తరవాత ఆవిడ కొళాయి కింద ఖాళీ బిందె పెట్టింది ఇంతట్లోకి వెనక నుంచి



కొత్త
సుప
నీలి
డిటర్జెంట్ బార్
మురికితో మీ నిరంతర పోరాటం ముగిసినట్లే,
న్యూ సుప డిటర్జెంట్‌బార్ సబ్బు నురుగులో
తెల్లదనం బూడిదరంగు మురికిని వదిలించి
మీ బట్టలకు తెల్లదనాన్ని ప్రకాశాన్ని తిరిగి
ప్రసాదిస్తుంది. తెల్ల బట్టలు మరింత తెల్లగాను,
రంగుబట్టలు మరింత ఆకర్షణీయంగాను,
కనిపిస్తాయి. అన్ని రకాల దుస్తులకు ఇది
అత్యుత్తమం. మరే ఇతర డిటర్జెంట్‌బార్ కన్న
న్యూ సుప డిటర్జెంట్‌బార్ చాలా పొదుపైనది.
supa
BLUE DETERGENT BAR
washes whiter
washes brighter
सुपा
supa
మీ బట్టలకు తెల్లని
తెలుపును కాంతిని
తిరిగి తెస్తుంది
HARYANA DETERGENTS LTD
maa HDL 1b-79 Tel

ఎవరో "దుర్గమ్మగారొస్తున్నారు ! దుర్గమ్మగారొస్తున్నారు !" అన్నారు కంగారుగా.

'ఎవరా దుర్గమ్మగారు ? ఏమా కథ ?' అని కుతూహలంగా వెనక్కితిరిగి చూసింది భ్రమరాంబ.

పొట్టిగా స్థూలంగా వున్న సుమారు నలభై ఏళ్ళ నడివయస్కురాలు ఖాళీ బిందె పుచ్చుకొని గునగున నడిచి వస్తోంది గున్నఏనుగులా. కనుముక్కు తీరు గూడా ఆ ఆకారానికి తగ్గట్టుగానే వుంది.

ఆ వింత ఆకృతిని చూసి నవ్వు ఆపుకోవటం కష్టమైపోయిన భ్రమరాంబకి, వరసలో వున్న వాళ్లందరూ పక్కకు తప్పుకొని 'రండి రండి' అని సదరు దుర్గమ్మగారికి దారి యివ్వటం, కొళాయి దగ్గర వున్న ఆవిడ సగం నిండిన బిందెని తీసేసి 'రండి పట్టుకోండి' అని పక్కకు తప్పుకోవటం, కొళాయి కింద బిందె పెట్టి, నడుం పైన చెయ్యి పెట్టి నుంచున్న దుర్గమ్మ సగర్వంగ అందరివంకా చూడటం మహాశ్చర్యాన్ని కలిగించింది

భ్రమరాంబ ఆశ్చర్యాన్నుంచి తేరుకోకముందే దుర్గమ్మ బిందె పట్టుకొని వెళ్లిపోయింది

దుర్గమ్మ అక్కడ వున్నంతసేపూ మహిళామణులెవ్వరూ పెదవి కదపలేదు.

ఆశ్చర్యాన్నుంచి తేరుకున్న భ్రమరాంబకి విషయం అంతుపట్టలేదు పక్కనున్న ఆవిడని అడిగింది. మళ్లీ దుర్గమ్మ ఖాళీ బిందె పట్టుకొని వచ్చేలోగానే కథంతా టూకీగా చెప్పేసింది పక్కావిడ

దుర్గమ్మది పుట్టిల్లూ, అత్తిల్లూ ఆ వూరే. విద్యార్హత ఎలిమెంటరీ స్కూలును మించలేదు ఆమె భర్త ఏదో ప్రైవేటు ఫరంలో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు ఆమె తండ్రి సుబ్బారాయుడుగారు మునిసిపల్ కౌన్సిలర్‌గా కొంత కాలం వున్నారు ఆ రోజుల్లోనే ఈ వీధి కొళాయి వెయ్యటం జరిగింది అల్లంత దూరంలో

అభిశాపం

నేడు రక్ష స్సహస్ర సహస్ర వదనాలు
రక్తదాహం, రక్తదాహం అంటున్నవి !
అమానుష నిరంకుశ శక్తులు
అధికార దాహం, అధికార దాహం అంటువ్నవి !
కర్కశ కఠోర స్వార్థాగ్నులు
కార్చిచ్చును రగిలిస్తున్నవి !
అంతస్థల విషవలయాలు
అంతస్సును ఆవరిస్తున్నవి !
జాతి ద్వేష పిశాచాలు
జడలువిప్పి నాట్యం చేస్తున్నవి !
సమాజ కబంధ హస్తాలు
సంస్కారం పీక నులిమేస్తున్నవి !
ఇది ఆధునిక భారత స్వరూపం
విధి మనకు ప్రసాదించిన అభిశాపం

— *ముసునూరు రఘువర్మ*

ఆటకట్టు

పడవలసిన కొళాయిని, సుబ్బారాయుడుగారు గట్టిగా ప్రయత్నించి, తన అల్లుడి యింటిముందే పడేలా చేశారు. ఆ కారణంచేత ఈ కొళాయి మీద తనకేదో ప్రత్యేక అధికారం ఏర్పడినట్టు దుర్గమ్మ భావిస్తోంది మిగిలిన వాళ్ళందర్నీ భావింపజేస్తోంది

కొళాయి దగ్గర చేరిన వాళ్ళందరికీ కొన్ని నియమనిబంధన లున్నయ్...వరసలో నుంచోవటం, వంతులవారీగా నీళ్ళు పట్టుకోవటం మొదలైనవి

దుర్గమ్మకు మాత్రం యిలాంటి కట్టుబాట్లేమీ లేవు. ఆమె ఎప్పుడు వచ్చినా, ఎన్ని నీళ్ళు పట్టినా ఎవ్వరూ యిదేమిటని అడగటానికి వీల్లేదు. ఆమె వచ్చే సమయానికి కొళాయి కింద బిందె నిండక పోయినా వెంటనే పక్కకు తీసేసి, ఆమెను పట్టుకోనివ్వాలి. అగి తిరుగులేని రూలు చాలా కాలం నుంచి సాగుతోంది మరి !

అంతా విని "సుబ్బారాయుడుగారింకా కౌన్సిలర్‌గానే వున్నరా ?" అని సందేహంగా ప్రశ్నించింది భ్రమరాంబ.

"ఇంకెక్కడి కౌన్సిలరమ్మా ! కౌన్సిలర్ పదవీ పోయింది ఆ తరువాత ఆయనా పోయాడు. ఆయన పోయి రెండేళ్ళు కావస్తున్నా ఈ కొళాయి దగ్గర ఈవిడగారి 'అధారిటీ' మాత్రం తగ్గటం లేదు. మాట్లాడితే తప్పు నోరు తెరిస్తే అమ్మశక్తిలా మీద పడిపోతుంది. ఆ మహాతల్లి నోటికి జడిసి ఎవ్వరూ మాట్లాడరు. ఇళ్ళల్లో గతిలేక, తలో బిందెడు మంచినీళ్ళు పట్టుకుందామని వచ్చిన సంసార్లమే కదా అంతా. ఆవిడ చేస్తున్నది అక్రమమేనని అందరికీ తెలిసినా, వీధిలో అల్లరి పడటం యిష్టంలేక, ఏదో చూసీచూడనట్టు మంచిగా పనిజరుపుకుపోతున్నాం. ఆ మంచితనాన్ని అలుసుగా తీసుకొని ఆవిడ మరీ మితిమీరి పోతోంది...!" అని యింకా ఏదో చెప్పబోతూండగానే దుర్గమ్మ రావటం జరిగింది. అంతటితో ఆవిడ నోరు కట్టుబడిపోయింది.


బిందె ఎత్తుకొని యింటికి వచ్చింది భ్రమరాంబ. ఆమె మనస్సు మనస్సులో లేదు. దుర్గమ్మ పట్ల చెప్పలేనంత అసహ్యం కలిగింది. దుర్గమ్మ ప్రవర్తన అసహజంగాను, అన్యాయంగాను, అక్రమంగాను, అనాగరకంగాను, అమానుషంగానూ కూడా కనిపించింది


ఊరుమ్మడి సొత్తైన వీధి కొళాయిమీద ఒక వ్యక్తి పెత్తనం చెయ్యట మేమిటి ?

లెక్కప్రకారం ఎక్కడో పడవలసిన కొళాయిని తన కూతురికి అందుబాటులో వుండేచోట వేయించటం సుబ్బారాయుడు చేసిన అధికార దుర్వినియోగం. అది మొదటి తప్పుకాగా, లేని అధికారాన్ని స్వయంగా ఆపాదించుకొని కొళాయి మీద దుర్గమ్మ పెత్తనం చలాయించటం రెండో తప్పు తప్పును తప్పుగా గుర్తించి సరిదిద్దటానికి ప్రయత్నించకుండా తలవంచుకుపోవటం ఆ తప్పును ప్రోత్సహిస్తున్నట్టే లెక్క కనుక అది మూడవ తప్పు మొదటి తప్పు సుబ్బారాయుడిది, రెండవ తప్పు దుర్గమ్మదీ అయితే, మూడవ తప్పు ప్రజలది ఈ ప్రజలు గొర్రెలమందవంటివారు. ఎవరికివారు తనకెందుకులెమ్మనుకుంటారు. ధైర్యంచేసి ఒకరు ముందు దారితీస్తే మిగిలిన వాళ్ళంతా 'పాలో'మంటూ వెనక వచ్చేస్తారు. అందుకు సందేహంలేదు కాని, ముందు దారితీసే దెవరు ?

చాలాసేపు తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది భ్రమరాంబ

*　　*　　*





జెమినీ
చెప్పే ఏనుగు కథలు
అగస్త్య మహాముని శాపం వల్ల ఇంద్రద్యుమ్నుడు గజేంద్రుడుగా జన్మించాడు.
ఒక రోజు గజేంద్రుడు తన ఏనుగుల గుంపుతో ఒక సరస్సుకు వెళ్ళాడు.
మొసళ్ళ రాజు ఊహూగజేంద్రుని కాలు గట్టిగా పట్టుకున్నాడు. విష్ణుమూర్తికి మొరపెట్టుకున్నాడు గజేంద్రుడు.
వెంటనే గరుడ వాహనం మీద వచ్చాడు విష్ణువు. చక్రాయుధంతో మొసలిని చంపాడు.
తామర పువ్వు సమర్పిస్తూ విష్ణువు ముందు మోకరిల్లిన గజేంద్రునికి పూర్వ రూపం వచ్చేసింది.
GEMINI
BEST CTC DUST TEA
ఈనాడు జంట ఏనుగుల గుర్తుతో వేలాది హృదయాల్లో
చెరగని ముద్ర వేసిన తేనీటి కావ్యం జెమినీ టీ.
టీలలో చిక్కనైన చక్కని రుచిగల రాజు జెమినీ టీ.
ఎన్నిమార్లు తాగినా తనివి తీరనిది—జెమినీ టీ.
రుచి రాజ గజ రాజ మకుటం
జై జై జై జై జెమినీ టీ
టాటా-ఫిన్లే ఉత్పత్తి
daCunha-TF-14 TL

ఆటకట్టు

సాయంత్రం నాలుగు గంటలకి మళ్ళీ ప్రాణం పోసుకుంది వీధి కొళాయి. బిందెలు...మనుషులు. వరసలు... యథావిధిగా కార్యక్రమం సాగిపోతోంది.

వరసలో వంతు ప్రకారం భ్రమరాంబ కొళాయి కింద బిందె పెట్టింది. మరుక్షణంలోనే ఖాళీ బిందె పట్టుకొని దుర్గమ్మ ప్రత్యక్షమయింది. ఇంకేముంది... అధికారికి దారి యిస్తున్న సామాన్య ఉద్యోగుల్లా వరసలో వున్నవాళ్ళంతా అలవాటు ప్రకారం పక్కకు తప్పుకోవటమేవిటి, దుర్గమ్మ ముందుకు చొచ్చుకు రావటమేవిటి... అతి సహజంగా జరిగిపోయినయ్. విశేషం ఏవిటంటే భ్రమరాంబ పక్కకు తప్పుకోలేదు. ఆమె బిందె కొళాయి కిందే వుంది.

కొద్ది క్షణాలు భ్రమరాంబ బిందె తీస్తుందేమోనని ఎదురుచూశారందరూ ఆమె తియ్యక పోవటంతో ఆశ్చర్యపోయారు ఏం జరుగుతుందోనని కంగారుపడ్డారు. కొత్తకదా అని "తప్పుకోండి దుర్గమ్మగారు పట్టుకుంటారు" అని ఒకావిడ నెమ్మదిగా హెచ్చరించిందికూడాను తప్పుకుంటుందనే ఆమె ఆశించింది కాని భ్రమరాంబ తప్పుకోలేదు.

ఖాళీ బిందె కొళాయి కింద పెట్టటమే అలవాటుగా గల దుర్గమ్మ, పాపం బిందె చేతిలో వుంచుకొని అంతసేపు నిలబడింది. ఇంతవరకు ఆశ్చర్యంగానే చూసింది. ఇంక సహనం సన్నగిల్లిపోయింది. కోపం కట్టలు తెంచుకుంది. కళ్ళు ఎర్రబడి, ముఖం జేవురించి వికృతంగా తయారయింది. పట్టలేని ఆవేశంతో నిలువెల్లా వూగిపోయింది తనకు జరిగింది భరింపరాని అవమానంగా భావించింది. ఇంతకాలం ఎదురులేని మహారాణిలా అధికారం చలాయించిన తనకు, యిందరి సమక్షంలో అవమానం జరగటం తల తీసేసినట్టే అనిపించింది అలనాడు మయసభలో పరాభవింపబడిన అభిమాన ధనుడైన సుయోధన సార్వభౌముని కన్న ఎక్కువగా బాధపడిపోయింది దుర్గమ్మ.

"తియ్యి !" అంది నిలువెల్లా కంపించిపోతూ రౌద్రంగా దుర్గమ్మ

"ఏవిటి ?" కొళాయిమీద చెయ్యివేసి నుంచున్న భ్రమరాంబ తాపీగా అడిగింది.

"బిందె"

"ఎందుకు తియ్యాలి ?"

"నేను పట్టుకోవాలి."

"నేను పట్టుకో వద్దా ?"

"ముందు నేనా ? లేక నువ్వా ?"

"వరసలో ఎవరు ముందుంటే వాళ్ళు"

"నేనూ వరసలో నుంచోవాలా ?"

"నీళ్ళు కావలిస్తే నుంచోవాలి అందరూ నుంచోవటంలా ?"

"నేనెవరో తెలిసే మాటాడుతున్నావా ?"

"నువ్వెవరివో తెలుసుకోవాల్సిన అవసరం నాకేమిటి ?"

"పోనీ ఈ కొళాయి ఎవరు వేయించారో తెలుసా ?"

"మునిసిపాలిటీవాళ్ళు "

"ఇక్కడ వేయించింది మా నాన్న "

"వేయించింది మీ నాన్నే అయినా యిది మీ బాబు సొత్తు కాదు ఆయన బాబు సొత్తు అంతకన్న కాదు ప్రజాధనం వెచ్చించి ప్రజల సౌకర్యం కోసం మునిసిపాలిటీవారు దీన్ని వేయించారిక్కడ. దీనిమీద నువ్వు పెత్తనం చెయ్యటమేమిటి ? ఎవరైనా వింటే నవ్విపోతారు !"

"కావాలనే యిక్కడ వేయించుకున్నాం మేము."

"అంత కావాలనుకున్న దానివి నీ దొడ్డిలోనే వేయించుకోకపోయావా ? అబ్బే అందుకు మనసొప్పదు. పెట్టెలో డబ్బు ఖర్చు కాకూడదు. ప్రజల సొత్తు మాత్రం స్వంతం కావాలి !"

"ఎంత కాలంగానో జరుగుతూన్నదిది ఇప్పుడు నువ్వొచ్చి కాదనేస్తే కుదురుతుందా ?"

"కుదరకేం చేస్తుంది ? ఎంతకాలంగా జరుగుతున్నా అన్యాయం అన్యాయం కాకపోతుందా? అక్రమం అక్రమం కాకపోతుందా ? ఇలాంటి అక్రమాలు ఎల్లకాలం సాగవ్ !"

దుర్గమ్మ కింక వాదించే శక్తి లేకపోయింది. శిఖరాగ్రంనుంచి అఖాతంలోకి జారిపోతున్నట్టనిపించింది ఒకసారి పాత సభ్యులందరివంకా అసహాయంగా చూసింది. కాని వాళ్ళెవ్వరూ జాలిదలచలేదు. వత్తాసు పలకలేదు భ్రమరాంబ వాదన వాళ్ళందరికీ ఎంతో సమంజసంగా కనిపించింది ఇంతకాలంగా తాము చెయ్యలేని పని ఈ రోజు ఆమె ధైర్యంగా చేసినందుకు మనసులోనే ఆమె నభినందించారు. మెచ్చుకోలుగా చూశారు మొదట ఆశ్చర్యపోయినా, తరవాత ఆనందంగా వుంది వాళ్ళకి.

ఇలా లాభం లేదనుకుంది దుర్గమ్మ, తొలిసారిగా ఖాళీ బిందె కింద పెట్టింది చీర ఎగదోపి బిగించి కట్టింది. ఇంక దౌర్జన్యమే శరణ్యం అనుకుంది.

"ఎవత్తివే నువ్వు లా పాయింట్లు తీస్తున్నావ్ ? ఇక్కడికి కొత్తగా వచ్చినట్టున్నావు నా తడాఖా తెలీదు నీకు జాగ్రత్త – ఏమనుకుంటున్నావో !" ఒక అడుగు ముందుకువేసి అరుస్తున్నంత గట్టిగా అంది దుర్గమ్మ

భ్రమరాంబ బెదరలేదు. అక్కణ్ణించి కదలనూలేదు.

పాతికేళ్ళ పడుచుదనంలో వున్న భ్రమరాంబ, ఎత్తుగా తగుమాత్రం కండరపుష్టితో అందంగా ఆకర్షణీయంగానేగాక ఆరోగ్యంగానూ చలాకీగానూ వుంది. కలబడితే దుర్గమ్మను తిప్పి తిప్పి కొట్టగలదు అయితే ఆమె కలాంటి వుద్దేశ్యం లేదు. అంతవరకు రానివ్వటం ఆమె కిష్టంలేదు. అందుకనే నిలుచున్న చోటునుంచి కదల్లేదు.

"అనవసరంగా నోరు పారేసుకోకు మర్యాదగా మాట్లాడు. చేతకాకపోతే నేర్చుకో. అదీ రాదంటావా—నా అంత అమర్యాదగా మాట్లాట్టం మాత్రం నీకు చేతకాదు. తెలిసిందా ?... మీద మీదకు తోసుకొస్తే జడిసిపోతారనుకున్నావా ? అంత చేతగాని వాళ్ళెవ్వరూ లేరిక్కడ. నీళ్ళు కావాలనుకుంటే మర్యాదగా వెళ్ళి వరసలో నిలబడు అక్కర్లేదంటే తిన్నగా యింటికి వెళ్ళిపో అంతే " అనేసింది స్పష్టంగా, నిర్భయంగా భ్రమరాంబ.

ముఖంమీద మొత్తినట్టయింది దుర్గమ్మకి మరో అడుగు ముందుకువేసే ధైర్యం లేకపోయిందామెకు. అక్కడున్నవారిలో ఒక్కరైనా తనను సమర్థిస్తారన్న నమ్మకం లేకపోయింది. అందుచేత తలవంచక తప్పదనుకుంది.

"సరే నీ బిందె నిండిపోయిందిగా తియ్యి." అంది కాస్త తగ్గి.

"నా బిందె నిండినా నువ్వెలా పట్టుకుంటావ్ ? నా తరవాత నా వెనక వున్న ఆమె పట్టుకుంటుంది నువ్వు వెళ్ళి వరసలో చివర నిలబడు. వంతు వచ్చినప్పుడు పట్టుకుందుగాని."

"అంతా నీ యిష్టప్రకారమే నడుచుకోవాలా ?"

"ఇక్కడ ఎవ్వరి యిష్టానిష్టాలతో ప్రమేయం లేదు ఒక పద్ధతి ప్రకారం అందరూ నడుస్తున్నప్పుడు నువ్వూ అదే విధంగా నడుచుకోవాలి."

"నాకు బోలెడంత పనుంది యింటిదగ్గర!"

"ఇక్కడున్నవారిలో యిళ్ళదగ్గర పనుల్లేనిదెవరికి ? నేనొప్పుకున్నా వాళ్ళొప్పుకుంటారేమో కనుక్కో పోనీ !"

"ఏమ్మా ! నేను ముందు పట్టుకోవటం మీకెవ్వరికీ యిష్టం లేదా ?" అంది ఆశ చావక దుర్గమ్మ

ఎవ్వరూ మాట్లాడలేదు

హతాశురాలైపోయింది దుర్గమ్మ

చిన్నగా నవ్వుతూ బిందె భుజాని కెత్తుకుంది భ్రమరాంబ.

తరవాత ఆమె కొళాయి కింద బిందె పెట్టింది

"నీ ఆటలింక సాగవ్ మర్యాదగా వెళ్ళి వెనక నిలబడు పిచ్చిపిచ్చి వేషాలేస్తే పోలీసు రిపోర్టు యివ్వవలసి వుంటుంది జాగ్రత్త !" అని వార్నింగ్ యిచ్చి వెళ్ళిపోయింది భ్రమరాంబ

చేసేది లేక నీరసంగా వెళ్ళి వరసలో చివర నిలబడింది దుర్గమ్మ

'ఇన్నాళ్ళకి దుర్గమ్మ ఆట కట్టింది !' అని మనసారా ఆనందించారు అక్కడున్నవాళ్ళంతా ●


పై వారమే

కొత్త సీరియల్ ప్రారంభం!

ప్రాక్టీసు పెట్టి చూడు..

రాగతి పండరి వ్యంగ్యచిత్రాలతో

శ్రీరంగం హాస్య రచన




ఫోటోగ్రాఫీ పోటీ ఫలితాలు

"భోజనంవేళ"...



ప్రథమ
బహుమతి
రూ.250లు
పొందిన
ఫోటో



ద్వితీయ బహుమతి
రూ.200 లు పొందిన ఫోటో


తృతీయ బహుమతి
రూ. 150 లు పొందిన ఫోటో

మనలోమాట

మేము నిర్వహించిన ఫోటోగ్రాఫీ పోటీలో చాలామంది ఉత్సాహంగా పాల్గొన్నారు. బహుమతులు పొందినవారి వివరం యిక్కడ యిస్తున్నాము.

ప్రథమ బహుమతి : రూ. 250 లు శ్రీ వి. కిరణ్ కుమార్ (కర్నూలు) ద్వితీయ బహుమతి రు. 200 లు శ్రీ ఏ. సూర్యనారాయణ (బిక్కవోలు) తృతీయ బహుమతి రూ. 150 లు శ్రీ జక్కా రాము (వాల్తేరు). వీరుగాక మరో నలుగురు రూ. 100 ల వంతున సాధారణ బహుమతులను పొందారు వారి పేర్లు శ్రీయుతులు ఎస్. సురేష్ కుమార్ (కేరాఫ్ 56 ఏ. పి. ఒ.) పి. శంకరరావు (వాల్తేరు) వి. రామకృష్ణ (గుంటూరు) హెచ్. కోదండపాణిరావు (హైదరాబాదు) వీరందరికీ మా హృదయపూర్వక అభినందనలు.

మొదటి మూడు బహుమతులు పొందిన ఛాయా చిత్రాలు యిక్కడ వేస్తున్నాము—మిగిలిన నాలుగు ఫోటోలను వరుసగా రానున్న సంచికలలో వేద్దామనుకుంటున్నాము.



బుడగ...

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

బి సి — పాలమర్తి

రామచంద్రుని రూపు కలవాడై, మదన మోహనుని చూపు కలవాడై, కవితల హేలల ఊయెలలూగి రామలక్ష్మిని సతిగా కొన్న 'పతి' ఎవరండీ ?

★ ఇంకెవరు భరించగలరు ? ఆ గరళ కంఠుడు తప్ప !

ఎమ్ ఆర్ ఎమ్, టి ఎస్ —సిర్పూరు కాగజ్‌నగరు

ప్రత్యక్షంగా దోచుకునే నక్సలైట్లకి, పరోక్షంగా దోచుకునే నాయకులకు మధ్య తేడా ఏమిటో సెలవిస్తారా ?

★ ఏం పెద్దగా తేడా లేదు సార్, వీళ్ళకి అధికారం వుంది వాళ్ళకి లేదు ! లేదా వాళ్ళకి అధికారం చేజిక్కితే — మళ్ళీ మామూలే

ఎస్ కె ఆర్ — తపోవనం

ప్రేమకు ఐశ్వర్యానికి తేడా ఏమిటక్కయ్యా ?

★ మరీ తపోవనంలో కూర్చుని యివేం ఆలోచనలు తమ్ముడూ --

సి ఆర్ బి — సత్తుపల్లి

మనిషిలోని వెతలనూ మనసులోని కలతలనూ తీర్చగలిగేది ఏది ?

★ మంచి స్నేహితులు 'మంచి' అని ఎందుకంటున్నానంటే— 'రండి తాగేసి అన్నీ మరిచిపోదాం' అనే రకం స్నేహితులూ వుంటారు 'ఓర్పూ నేర్పూ, పరిష్కారమార్గం సూచించి ఊరట కల్గించి బాసటగా నిలిచే'' స్నేహితులూ వుంటారు మీకెలాంటి దారి కావాలో మీరే తేల్చుకోవాలి వెన్నెముక లేనివాళ్ళలాగా త్రాగుడులో మునిగిపోనక్కరలేదు తాగుడు తాత్కాలిక మాత్రమే, మర్నాటికి సమస్యలు రెట్టిస్తాయి గాని గతం రాత్రి తాగిన మైకంలో తొలగిపోయినవి తొలగిపోయి వుండవు నూటికి ఎనభై శాతం మధ్య తరగతి మగవాళ్ళ త్రాగుడుకి బానిసలై సంసారాలు నరకప్రాయం చేసుకుంటున్నారు అందుకే ఎం జి ఆర్ అన్నది — నిజం మద్యపాన నిషేధంపై రిఫరాండమ్ పెడితే — ఆడవాళ్ళే ఓటు వేయాల అన్నారు — తాగుడువల్ల దిగజారిపోయిన కుటుంబ సమస్యలు వారికి తెలిసినట్లు ఎవరికి తెలుస్తాయి ?

యు యు వి — ఎమ్మిగనూరు

పీతికి వేసే సంకెళ్ల సవ్వడి ఎలాంటిది ?

★ వేసినవారికి, వేయించుకున్నవారికీ తప్ప వినిపించదా — సవ్వడి కాని సర్వే సర్వత్రా కనిపిస్తుంది

ఎమ్ ఎస్ కె — పెదకాకాని

కె రా గారూ స్కైలాబ్ పొరపాటున మీమీద పడితే, పొరపాటున దాని ప్రభావం మీమీద వుంటే మాకు సమాధానాలిచ్చేవారెవరు ?

★ అయిపోయింది కుమార్ ! అదికాస్తా మొరార్జీమీద పడిందికద ! అయినా 'ఏతంపూడి ఉద్యోగం అయితే గియితే' నంటూ సమాధానాలు రాసుకోకుండా కూర్చునే వెర్రిబాగులదాన్నా !

పి ఎ వి బి — నమిడి

ఏదైనా రంగంలో పేరుప్రఖ్యాతులు తెచ్చుకొన్న ఆడవాళ్ళు, తమ కనీస కర్తవ్యం మరిచి, భర్తలమీద పెత్తనం చెలాయిస్తూంటారు (కనీస కర్తవ్యం అంటే పిల్లల్ని పెంచడం)

★ పంపావు బాస్కరా, పిల్లల్ని కనడమే అవలేదు అసలు—పేరు తెచ్చుకున్నా లేకపోయినా—పెళ్ళయిన స్త్రీ కనీసం భర్తమీద నేనా పెత్తనం చెలాయించకపోతే ఎలా ? అది ఆమె కనీస హక్కు క—!

కొందరాడువాళ్ళు చిన్న విషయాలక్కూడా గయ్యాళిలా మీదకొస్తూంటారు

★ చిన్న చిన్న విషయాలకి ఊరుకుంటే తరవాత పెద్ద పెద్ద విషయాలకే పడివుండమంటారన్న నగ్నసత్యం తెలిసిన స్త్రీలు — మీరంటున్న గయ్యాళులు

యు యు వి — ఎమ్మిగనూరు

చేలో గుర్రాన్ని, ఇంట్లో పెళ్ళాన్నీ నమ్మరాదని రష్యన్ సామెత, దానిపై మీ కామెంట్

★ ఇదిప్పుడు రష్యాలోనే పాతబడిపోయింది చైనాలో ఓ కొత్త సామెత ఉందట — చెప్పను అనవసరంగా బాధపడతారు ఉరుమందుగారూ ?

ఎ ఆర్ ఆర్ — కలకత్తా

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఏమి చేయాలి ?

★ చెడు వూహలకి, చేతలకి తావివ్వకుండా ఉండకల్గాలి మిగిలినది—వైద్యాధీనం ! దైవాధీనం

ఎన్ వి, పి కె డి — విజయవాడ

మీ దృష్టిలో స్నేహం అంటే ఏమిటి ? జీవితాంతం ప్రాణస్నేహితులుగా వుండాలంటే మీ ఉద్దేశ్యంలో ఎలా ప్రవర్తించాలి ?

★ స్నేహం—పెరగాలి ఈవాళ పరిచయమై, రేపు ఒకరైపోయి, మూడోరోజు మూతులు తిప్పకోడం, స్నేహానికి దారి కాదు కాలం గడవను, గడవను — ఒకరినొకరు అర్థం చేసుకోడంవల్ల — భేదాభిప్రాయాలుంటూ ప్రాణస్నేహితులుగా వుండకల్గడం — నిజమైన స్నేహం స్నేహానికి వారే ఏరై పోనక్కరలేదు ముఖ్యంగా స్త్రీలలోనే — స్నేహాలు — గమ్మత్తుగా కలుస్తాయి అంతకంత గమ్మత్తుగా మాయమైపోతాయి దీనికి కారణం ఒక్కటే అనిపిస్తుంది నాకు — వ్యక్తి గౌరవాన్ని తోసి రాజనకపోతే — ఇక స్నేహితులేమిటి ? అన్న పిచ్చినమ్మకం — 'నామీద గౌరవం నాకే లేకపోతే పైవాళ్ల కెందుకుండాలి ?' ఏమంటారు ? కొందరు — తమకి 'చెంచాలు'గానో 'కూజాలు'గానో పనికొస్తారని చేరదీస్తారు స్నేహితుల్ని కాస్త పొల్లు తప్పినా — అంతే కథ !

'లక్ష్మి' లో ఒక సన్నివేశం




ఎందు కంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికోరీ ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
Ricory
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
Ricory
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్ కాఫీ వలెనే యెంతో రుచిగా ఉంటుంది కాబట్టి తేడాచెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్ఠత తెలిసినవారు
SAA/FSL/R/1135



సినిమా -జి. వి. జి.

''కల్యాణ చక్రవర్తి''లో తప్పుల తమాషా

''ఎంత సేపైందన్నయ్యా వచ్చి? కారేదన్నయ్యా? కార్లో రాలేదా?'' అడిగింది హేమ (లక్ష్మీశ్రీ)

''కారా! నాకు సైకిల్ కూడా లేదే!'' అని చక్రవర్తి (కృష్ణంరాజు) అంటూండగా ముమ్మూర్తులా అతన్ని పోలిన కల్యాణ్ (కృష్ణంరాజు) వచ్చాడు ''హేమా, డ్రయివర్‌ని ఉండమననా? పంపేయనా?'' అంటూ వెంటనే చక్రవర్తిని చూసి, ''సర్‌ప్రైసింగ్ మీరు'' అంటూ నివ్వెరపోయాడు

''నా పేరు చక్రవర్తండీ ఇద్దరం ఒక్కలా ఉంటాం అంటే — ఏవో పోలికలుంటాయను కున్నానేగాని, మరీ అచ్చు గుద్దినట్టుగా ఒక్కలా ఉంటామనుకోలేదు''

''మీరూ లాయరేనా?'' కల్యాణ్ అడిగాడు

''కాదు, సార్! నల్లకోటు అద్దెకు తెచ్చి వేసుకున్నాను''

''మీకు నా గురించి ఎవరు చెప్పారు?'' అని కల్యాణ్ అడుగుతూండగా లావణ్య (జయసుధ) వస్తూ, ''నేను లాయర్‌గారూ! నేనే వెంట తీసుకొచ్చాను. కాసేపు మిమ్మల్ని థ్రిల్ చేద్దామని— నేను బయట నిలబడి ఆయన్ని లోపలికి పంపాను,'' అంది.

''లావణ్యా! ఈయన నీకెలా తెలుసు?'' హేమ అడిగింది

''తెలీదోయ్! మొదటిసారి యమధర్మరాజ వేషంలో రోడ్డుమీద చూశానంతే కామెడీ ఆఫ్ ఎర్రర్స్! లాయర్‌గారూ! నాటకాలాడేది, బాక్సింగ్ చేసేది ఈయన మీతో ఆ విషయాలు మాట్లాడితే ఆశ్చర్యపోయేవారు చక్రవర్తితో కోర్టు విషయాలు, హేమని గురించి మాట్లాడితే ఈయన కంగారు పడిపోయేవాడు ఒకే ఊళ్ళో ఒక్కలాంటి మనుషులు ఇద్దరుండడం చాలా వింతగా ఉంది కదూ?''

''నేనూ మొదట చూసి అన్నయ్యే అనుకున్నానోయ్!'' అంది హేమ

''ఇప్పుడేనా అలాగే అనుకోమ్మా నీకు ఒక్కరు కాదు, ఇద్దరన్నయ్యలనుకో!'' అన్నాడు చక్రవర్తి

కల్యాణ్ ఇంకా విస్మయంలోనే ''ఇంకా నమ్మలేకపోతున్నాను నేను ఉయ్ ఆర్ జస్ట్ లైక్ ట్విన్స్ హేమా! మా ఇద్దర్నీ కలిపి ఫొటో తియ్యమ్మా! ఇట్ విల్ బి ఎ రేర్ ఫొటోగ్రాఫ్.. మిస్టర్, మీ పేరేమిటన్నారు?'' అడిగాడు

''చక్రవర్తి, సార్! సెంటు భూమి కూడ లేని చక్రవర్తిని నేను''

''గుడ్ జోక్ కమాన్ ఇలా నిలబడండి,'' అన్నాడు కల్యాణ్

హేమ ఫొటో తీసింది

ఎస్ సాంబశివరావు నేతృత్వంలో పి నాగేశ్వర రావు నిర్మించిన నవజ్యోతి పిక్చర్స్ ''కల్యాణ చక్రవర్తి'' వర్ణ చిత్రానికి ఎం ఎస్ కోటారెడ్డి దర్శకుడు

డి వి ఎస్ లో కృష్ణంరాజు, రంగనాథ్.

కె విశ్వనాథ్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో డి వి ఎస్ ప్రొడక్షన్స్ 9 వ చిత్రం షూటింగ్ అక్టోబరు 22న ప్రారంభమైంది ''ధనమదాన్ని, దర్పాన్ని సవాల్ చేసి గెలిచిన ఒక సామాన్యుని ఇతివృత్తం కొత్త పంధాలో సాగుతుంది,'' అన్నారు నిర్మాత డి వి ఎస్ రాజు ఈ వర్ణ చిత్రంలో కృష్ణంరాజు, రంగనాథ్, జయసుధ, కవిత, నాగభూషణం, అల్లు రామలింగయ్య, రమాప్రభ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు జంధ్యాల సంభాషణల కర్త చక్రవర్తి సంగీత దర్శకుడు ఛాయ, శిల్పం, కూర్పు, ప్రొడక్షన్‌లను జి కె రాము, మారవనేని కళాధర్, కె బాబూరావు, పి వి గోపాలకృష్ణ, పి వెంకట్రామన్ నిర్వహిస్తున్నారు పి వి రామారావు రెండవ యూనిట్ దర్శకుడు నండూరి విజయ్ సహకార దర్శకుడు

మరో అవతారం

ఆహ్వానితులంతో ఆ హాలు కిటకిటలాడుతోంది ఓ టేబుల్ దగ్గర విచారవదనంతో కూర్చొని ఉన్న లీల (విజయలలిత) దగ్గరికి గోపి (శ్రీధర్) వచ్చి, "ఏమిటి, లీలా! అలా వాడిన పువ్వులా అయిపోయిందేమిటి నీ మొహం?" అన్నాడు

"వాడిపోయినా, మీ విషయంలో ఓడిపోయినా మీకేమిటి బాధ? శ్యామా ఉందిగా వికసించినట్టు విరగబడడానికి?"

"యూ సిల్లీ! దాంతో మాట్లాడావని కోపమా? అది మర్యాదకు తప్ప — మనసారా కాదు అయినా, దేవతలాంటి నువ్వుండగా దిబ్బరొట్టెలాటి దానితో పనేమిటి నాకు? డార్లింగ్! ఇవేళ నా పుట్టినరోజు కనక నువ్వు డాన్స్ చెయ్యాలి కమాన్!" అని గోపి అంటూండగా రాజా (శోభన్‌బాబు) ఒక పూలగుచ్ఛం తెచ్చి ఇమ్మా, "పుట్టినరోజు శుభాకాంక్షలతోపాటు వీటిని మీకు అందజేయమన్నారు మా ప్రొప్రయిటర్‌గారు విష్ యు ఆల్ ది బెస్ట్ ఇక్కడ మీకు ఏ ఇబ్బందీ లేకుండా అంతా సౌకర్యంగానే ఉందనుకుంటా?" అన్నాడు

"యస్ కాని, ఒక బట్లర్ మాత్రం కాస్త పిచ్చి చేష్టలు చెయ్యబోయాడు నేనే వాడికి బుద్ధి చెప్పి పంపేశాములెండి. ఇంతకీ, మీరిక్కడ మేనేజరా?" అడిగాడు గోపి

"కాదు గాయకుడ్ని పాటతో, ఆటతో అందరికీ ఆనందం కలిగించేవాడ్ని"

"వెరీ గుడ్! లీలా! నీకు పార్ట్‌నర్ కూడా దొరికాడు బై ది బై — మీ పేరు?"

"రాజా"

"లేడీస్ అండ్ జంటిల్‌మన్! ఈ నా పుట్టిన రోజు సందర్భంలో మిస్టర్ రాజా, మిస్ లీలా ఆడి, పాడి మనల్ని ఆనందపరవశుల్ని చేయబోతున్నారు లీలా! ప్లీజ్ గో ఎ సే ' అని గోపి బలవంతం చేసేసరికి లీల లేవక తప్పింది కాదు

విజయలలిత సమర్పించే రాజా ఆర్ట్ ఎంటర్‌ప్రైసెస్ "దేవుడు మావయ్య" వన్నెల చిత్రాన్ని కె వాసు దర్శకత్వంలో డి వెంకట్రామయ్య, శ్రీనాథ్‌పాషా నిర్మించారు

"భాగ్యజ్యోతి"

టి మాధవరావు దర్శకత్వంలో ఆచార్య కృష్ణ నిర్మించే భార్గవ ఆర్ట్ క్రియేషన్స్ "భాగ్యజ్యోతి" వన్నెల చిత్రానికి అక్టోబర్ 10న విజయా గార్డెన్స్‌లో తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది శోభన్‌బాబు, భాగ్యజ్యోతి, శశాంక్, భాస్కర్, చె రాజేశ్వరి, ఆర్ వి ఎస్ రామస్వామి, బి నారాయణ, భానుప్రకాష్, కాశీ — తెరముందు, ఆత్రేయ, కె వి మహదేవన్, నాగభైరవ, యడవల్లి, లీలాకృష్ణ, మనోహర్‌రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, శ్యామలరావు, గిరి, ప్రశాంత్, భానుప్రకాష్, టి వెంకటేశ్వర్లు, కె వెంకటరావు — తెరవెనుక కృషి చేస్తున్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ డాక్టర్ నరసింహాచారి



'జాతర'లో శ్రీధర్, సునంద



టాలెంట్ భాముడు'లో సత్యకళ, మోహన్‌ప్రసాద్

... సినిమా ...



'శ్రీవేంకటేశ్వర వ్రతమహత్మ్యం'లో జయమాలిని

"ప్రియబాంధవి" లో
కొళాయి వద్ద ఘర్షణ

"తెల్లారిగట్టనగా వచ్చి నా బిందె పెడితే, నా బిందె తీసేసి నీ కుండ పెడతావటే ముదనష్టపుదానా ! నీ చేతు రగా ! నీ కడుపు కాలా !"

"ఈ నీళ్ళు నీబాబు సొత్తేం కాదే! ఆట్టే నోరు పారేసుకున్నావంటే, నీ పీక పిసికి ఈ కుండలో నొక్కి చెరువులో పారేస్తాను, చిప్ప మొహందానా !"

"మర్యాదగా కుండ తీస్తావా – లేదా ? నువ్వు తీసేదేంటే – నేనే తీసేస్తా, ముదనష్టపుదానా!"

"అయ్యయ్యో! నా బంగారంలాంటి కుండను బద్దలుకొట్టావు కదే, పాపిష్టిదానా ! నీ బుర్ర బద్దలుకొడ్తా !"

నీళ్ళ పోట్లాట నీళ్ళ భర్తల దాకా కూడా సోకింది

"రేయ్ ! నా పెళ్ళాంమీద చెయ్యెత్తుతావు రోయ్ ?"

"ఎంత చెప్పినా వినకపోతే నన్నేం చెయ్యమంటావ్ ?"

సమయానికి టీచరమ్మ రాధ (శారద) రాకపోతే ఈ ఘర్షణ ఇంకా ఎంత తీవ్రతర మయ్యేదో "మాశారా ! మీరు మాటలు పెంచుకొని పోట్లాడుకుంటూంటే, ఈ నీళ్ళు ఎవరికీ కాకుండా నేలపాలవుతున్నాయి ఇల్లయినా, ఊరయినా బాగుపడాలంటే సమానం కావాలి సహకార భావం కావాలి," అంటూ ఆమె పక్కకు తిరిగి ఒక వ్యక్తి (ధూళిపాళ)తో "ఏమిటన్నయ్యా? అక్కడ ఆడవాళ్ళు మాటలతో పోట్లాడు కుంటూంటే, ఇక్కడ మీరు కర్రలతో పోట్లాడు కుంటున్నారా ? మీరే ఇలా ప్రవర్తిస్తే, రేపు పిల్లలకేం చెప్తారో చెప్పండి ఆవేశం కాదన్నయ్యా కావాల్సింది – ఆలోచన," అని నచ్చజెప్పడాన్ని కొద్ది దూరంలో కారులో కూర్చొని గమనించిన వేణు (రంగనాథ్) "డ్రయివర్ ! ఎవరా అమ్మాయి ?" అన్నాడు

"ఆవిడ టీచర్ ఊరంతా ఆవిడకు చాలా మర్యాద ఇస్తారు, సార్ !" అన్నాడు డ్రయివర్

ఆమె వంకే కొన్ని క్షణాలపాటు రెప్ప లార్పకుండా చూస్తూండిపోయాడు వేణు

శ్రీపతిరావు నిర్మించిన శ్రీపతి పిక్చర్స్ "ప్రియబాంధవి" వన్నెల చిత్రానికి దాసరి దర్శకుడు

"బుర్రిపాలెం బుల్లోడు"లో
సంజయ్‌కి చుక్కెదురు

"జ్యోతీ!" అంటూ హడావిడిగా వచ్చిన సంజయ్ (గిరిబాబు), హాల్లో కూర్చొని ఉన్న జ్యోతి (శ్రీదేవి) ని చూసి, "హాయ్ ! రెడీగా డ్రస్ అయ్యే ఉన్నావన్నమాట ! పద" అన్నాడు

"ఎక్కడికి ?"

"వెళ్ళేముందు ఎక్కడికని అడగకూడ దంటారు "

"పరాయి మగాడితో కలసి ఆడపిల్ల గడప దాటకూడదనీ అంటారు "

"నేను పరాయివాడ్ని కాదుగా ? కాబోయే వాడ్ని."

"కాబోయే వాడివేగాని, అయినవాడివి కాదుగా ?"

"ఓ గాడ్ ! అలా సినిమా కవుల్లాగా తిరకాసుగా మాట్లాడకు, జ్యోతీ! ఈ వేళ నా పుట్టినరోజు నువ్వు నా మాట కాదనకూడదు పద ఐ వాంట్ టు త్రో ఎ పార్టీ !"

"అరెరెరే ! ఈ వేళ నేను మాస్టారికి పార్టీ ఇస్తానని ప్రామిస్ చేశానే !"

"ఆ మాస్టారెవడు – పానకంలో బుడగలా తయారయ్యాడు ? నాన్‌సెన్స్ ఏమైనా ఈ వేళ నువ్వు నాతో రాకపోతే ఊరుకోను, జ్యోతీ !"

"అయితే ఓ పని చేద్దాం ముగ్గురం కలిసే వెళ్దాం "

"మధ్యన అతనెందుకు ?"

"మధ్యన ఉండడానికే మేస్టారూ !"

జ్యోతి పిలిచిన వెంటనే "ఐ యామ్ రెడీ వస్తున్నాను" అంటూ వచ్చిన చిట్టిబాబు (కృష్ణ) ను చూసి సంజయ్ అమాంతంగా కొయ్యబారిపోయాడు

కె విద్యాసాగర్ నిర్మించిన శ్రీ తిరుపతి ఇంటర్నేషనల్ "బుర్రిపాలెం బుల్లోడు" వినోద భరిత వన్నెల చిత్రానికి బీరం మస్తాన్‌రావు దర్శకుడు

గురుకృపా క్రియేషన్స్

అంతర్జాతీయ బాలల సంవత్సరం పురస్కరించుకొని రూపశిల్పి వై మాధవయ్య తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బాలలకోసం ఒక వన్నెల చిత్రాన్ని నిర్మిస్తున్నారు జానకి, కాంతారావు, శరత్‌బాబు, త్యాగరాజు, సుదర్శన్‌తో పాటు 12 మంది పిల్లలు కూడా నటిస్తుంటారు. సంభాషణలు సత్యారెడ్డి, టి ఎల్ సంగీతం సత్యం ఛాయ, దర్శకత్వం ఎం పి శేఖర్



'బొమ్మలకొలువు'లో కవిత, చంద్రమోహన్



శ్రీ రాజలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
నిండునూరేళ్ళు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు B.A.
కెమెరా: కె.యస్. ప్రకాష్, సంగీతం: చక్రవర్తి
SREE PUBS



'కలియుగ రావణాసురుడు'లో ఒక దృశ్యం.



'అమ్మ ఎవరికైనా అమ్మ'లో ఒక దృశ్యం.

'జాతర'లో ఉపదేశం

మనసిచ్చిన మగువను పెళ్ళి చేసుకోమని రామం (చిరంజీవి)ని రంగి (సువర్ణ) పురిగొల్పుతోంది "మనసు లేనప్పుడు దాన్ని మనువని అంటారు "

'దానికి నేనంటే చాలా ఇష్టం "

"యిష్టం—యిష్టం అని తోట్లో కూకొని అనుకుంటే ఏం లాభం ? గుండె కూడదీసుకుని ఆ యమ్మ చెయ్యట్టుకుని, 'దాయే, గుళ్ళో పెళ్ళాడేద్దాం' అవాలి '

"అందరూ ఏమనుకుంటారు ?"

"ఒక్కసారేడిసి ఊరుకుంటారు అందరి కేమంటయ్యా నువ్వు పెళ్ళాడతాంది ? ఎదూకున్నోడివి — నువ్వు ఊఁ అను ముందు "

"అనాలంటే చాలా అడ్డాలున్నాయి అందర్నీ కాదని నిలబడాలంటే, బ్రతకడానికి దారేదీ ?"

"రెక్కలున్నాయి కదా ? పెళ్ళాని కింత పెండెట్టలేవా ?"

"అది మీలో చెయ్యగలరు కూలి ఏసుకునైనా గడుపుకోగలరు పెద్దలు అవునంటే తప్ప మా పెళ్ళి జరగదు "

"ఆఁ అంతా ఒప్పుకోవాలి మీరు కలుసుకోవాలీ అంటె కంటికి కడివెడు నీళ్ళెట్టుకోవడమే మిగులుద్ది "

చెరుకూరి జనార్ధనరావు సమర్పించే సౌమ్య పి ఆర్ట్స్ "జాతర" చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలను ధవళ సత్యం నిర్వహించారు

"నాయకుడు - వినాయకుడు"లో ఎత్తుకు పైయెత్తు

చిరంజీవి (ఎ ఎన్ ఆర్), హనుమంతు (సారధి) ప్రాణస్నేహితులు వీళ్ళిద్దరికీ వినాయకం (రావుగోపాలరావు), విశ్వాసం (పి ఎల్ నారాయణ) ఆట కట్టించాలని ఆదుర్దా వీళ్ళకు కూడా చిరంజీవి, హనుమంతులను ఎలాగైనా విడగొట్టాలనే ఆరాటం అందుకే తమ మాటలకు, చేతలకు వల్లని పాడే జనరంజని (సుంకర లక్ష్మి) ని హనుమంతుపై ప్రయోగించారు

జనరంజనిని చూసిన హనుమంతు 'మీరు మాట్లాడుతూంటే తెలుగు నవల చదివినట్లని పిస్తోంది నాకు," అంటూ గుటకలు మింగాడు

"నవలేం కర్మ మిమ్మల్ని చూస్తే ప్రేమ కావ్యాలే పుడతాయ్," అంది మత్తుగా జనరంజని వెంటనే తెచ్చిపెట్టుకున్న విచారంతో "కాని, మీ పరిస్థితి చూస్తేనే కడుపు తరుక్కుపోతోంది ఆ చిరంజీవి, మీరు ఒకే కాలేజీలో కదా చదివారు? మీరాయనకు సెక్రెటరీగా ఉండడం ఎంత అవమానం ? మీరూ అంతవారు కావాలి," అంది

"కావాలి కాని, చిరంజీవిలా కావాలంటే ఎన్ని పాట్లుపడాలి ! ఎంత కష్టపడాలి!" అన్నాడు హనుమంతు

"ఏమో చెప్పండి," అంది జనరంజని ఆ కష్టాలు తను పడగలనన్నట్లు


"అతి రహస్యం చుట్టుపక్కల ఎవరూ లేరు కదా ? నీకు గనుక చెబుతున్నాను నేను ఆరు నెలలు — సూర్యోదయం కాకముందే వెండి పళ్ళెం, వెండి చెంబుతో నీళ్ళు తీసుకుని, ఆ చిరంజీవి వద్దకు వెళ్ళి, అతని పాదములు కడిగి, పట్టువస్త్రముతో అతని పాదములు పరిశుభ్రముగా తుడిచి, ఆ కడిగిన నీళ్ళు ఒలకకుండా - చిలకకుండా తీసుకువెళ్ళి తాగి, తలారా స్నానం చేయాలి," అని చెప్పకుంటూ వెళ్ళిన హనుమంతు మాటలు నిజమేననుకుంది జనరంజని

అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించిన శ్రీ జ్యోతి ఆర్ట్ పిక్చర్స్ "నాయకుడు—వినాయకుడు" వర్ణ చిత్రానికి కె ప్రత్యగాత్మ దర్శకుడు

"కదలి వచ్చిన కనకదుర్గ" షూటింగ్ ప్రారంభం

"చక్కని సంగీత భక్తిరసప్రధాన సాంఘిక చిత్రం" అన్నారు నిర్మాత కె ప్రకాష్ అక్టోబర్ 7న సురేఖ ఎంటర్‌ప్రైజెస్ వారి వర్ణ చిత్రానికి ప్రారంభోత్సవం జరిగినప్పుడు నూతన్‌ప్రసాద్, కవిత, ప్రసాద్‌బాబు, అల్లు రామలింగయ్య, రమణమూర్తి, సూర్యకాంతం, పి ఆర్ వరలక్ష్మి ముఖ్య భూమికలు నిర్వహిస్తారన్నారు డైరెక్టర్ కె ఎస్ రెడ్డి పేరాల కథ, మాటలు రాశారు సత్యం, ఎస్ ఎస్ లాల్, బి ఎన్ కృష్ణ, కందస్వామి, ఎస్ పి రంగారావు ప్రభృతి సాంకేతికవర్గం రామకృష్ణ, జానకి పాడిన "ఆ అమ్మ కలిపింది ఇద్దరినీ" అనే సి నారాయణ రెడ్డి గీతం విజయదశమినాడు ధ్వనిముద్రిక వేయబడింది

మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...



ఇది తప్పక

డెట్

డిటర్జెంట్
బిళ్ల వుతుకే



Shilpi DM 35A/78 Tel



'నాయకుడు-వినాయకుడు'లో మంజుభార్గవి, ఎస్ లక్ష్మి

సినిమా

పోషించడం అదనపు ఆకర్షణ'' అన్నారు డైరెక్టర్ ఆదిరాజు ఆనందమోహన్ బి నారాయణ, హనుమంతరావు, శ్రీకాంత్, శ్రీరంగం శ్రీధరాచార్య, బోసుబాబు, విజయకృష్ణ, ఎ యస్ రాజు, ధాయపాటి, సత్యచిత్ర, శ్రీసుధ, విజయగౌరి, ముఖ్య పాత్రధారులు పెండ్యాల స్వరకల్పనలో కోపల్లె శివరాం నాలుగు పాటలు రాశారు సురేంద్ర ఆర్ట్స్ పతాకంలో జగిత్యాల డి హనుమానులు ఈ చిత్రాన్ని నిర్మించారు

అదృష్టవంతుడు

జి సి శేఖర్ దర్శకత్వంలో అడుసుమిల్లి-లక్ష్మికుమార్, బి ఇనిర్మించే మారుతి ప్రొడక్షన్స్ వర్ణ చిత్రానికి ''అదృష్టవంతుడు'' అని పేరు పెట్టారు కృష్ణ, శ్రీదేవి, సత్యనారాయణ, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, అల్లురామలింగయ్య, నూతన్‌ప్రసాద్, కాంతారావు, అంజలీదేవి తారాగణంతో మూడవ షెడ్యూల్ పూర్తయింది భమిడిపాటి రాధాకృష్ణ రచయిత వేటూరి గీతాలకు చక్రవర్తి బాణీలు కూర్చారు పుష్పాల గోపీకృష్ణ ఛాయ, రాజేంద్రకుమార్ శిల్పం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు, తార నృత్య దర్శకత్వం వగైరా హంగులున్న ఈ చిత్రానికి నిర్వహణ శేఖర్, శరత్ ప్రొడక్షన్ కంట్రోలర్స్ మోహన్, బాబ్జి

నవ చిత్ర ఇంటర్నేషనల్

కృష్ణ, జయప్రద జంటతో ఎం మల్లికార్జున రావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సనత్‌కుమార్, నారాయణబాబు నిర్మించే వర్ణ చిత్రం షూటింగ్ అక్టోబర్ 10న ప్రారంభమైంది నాగభూషణం, సత్యనారాయణ, కాంతారావు, మోహన్‌బాబు, గిరిబాబు, అల్లురామలింగయ్య, మాడా, అంజలీదేవి తక్కిన తారాగణం జంధ్యాల రచన, సత్యం సంగీతం, కళాకార్ శిల్పం, లక్ష్మన్‌గోరే ఛాయ, కోటగిరి గోపాలరావు కూర్పు వగైరా సాంకేతికవర్గం.

...త్వంలో ''గాలివాన''

''పూలవానలా సాగుతూన్న ఒక ముచ్చటైన కుటుంబంలోని అన్నదమ్ముల అన్యోన్యతల మధ్య కొన్ని స్వార్థశక్తులు చేరి ఎలాంటి గాలివాన సృష్టించి, మొత్తం గ్రామాన్నే ఎలా అరాచకం పాలు చేశాయో తెలియజేసే ఆర్ వి ఎస్ రామస్వామిగారి 'గాలివాన' నాటకం లోగడ వేలాది ప్రదర్శనలిచ్చి, ప్రశంసలందుకుంది ఆ యన చిత్రానువాదం, మాటలతోనే మా చిత్రాన్ని పూర్తిచేశాం వర్ధమాన తారాగణంతో రూపొందిన ఈ చిత్రంలో నటీనటులు ఎక్కువ శాతం భాగ్యనగరానికి చెందినవారవడం ఒక విశేషం వారు ఆ నాటకాన్ని అంతకుముందు వందలాది ప్రదర్శనలిచ్చి ఉండడం మరో విశేషం కాగా — ఆ నాటకంలో ఆనాడు రంగస్థలం మీద మెరిసి, మురిపించి, మన్ననలందుకున్న నూతన్‌ప్రసాద్ ఈ మా చిత్రంలోనూ ఒక ప్రత్యేకతరహా పాత్రను

'పండు ముసలోళ్ళు'లో కాంతారావు, జయసుధ



పెరుగుతున్న సంవత్సరాలు

కాల్షియం-శాండోజ్ సంవత్సరాలు








పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతున్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి^{12}తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్ళల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.




కాల్షియం-శాండోజ్®

గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL





ప్రేమ పాశం

(14వ పేజీ తరువాయి)

"నాన్నా" పసిపిల్లల్లా అతడి ఛెంతకు చేరారు.

ప్రక్కనున్న లలిత, సుమిత్ర ఆనంద భాష్పాల నొత్తుకున్నారు.

"విజయ్, నువ్వు అమెరికాకు వెళ్ళ లేదా?" బాధగా అడిగాడు.

"లేదు."

"యెందుకలా చేశావు? శాంతి నిన్ను అమెరికా పంపించాలని యెన్నెన్ని కలలు గన్నది! విజయ్, ఆమె మీ కోసం తాపత్రయ పడింది మీ వృద్ధి చూసే అదృష్టం ఆమెకు లేకున్నా, ఆమె శ్రమకు ఫలితం దక్కించాలనుకున్నా తప్పి మీరు మిగుల్చు కొండి. నీవు అమెరికా వెళ్ళాలి బాబూ. వెళ్ళాలి..." ఆవేశంగా అంటున్న అతడి కండ్ల నుండి నీళ్ళు కారుతున్నాయి.

"వెళ్ళకూడదని నా వుద్దేశం కాదు నాన్నా. పరిస్థితులలా వచ్చాయి. ఇప్పుడు నిశ్చింతగా వెళ్ళగలను..."

అందరి కండ్లముందు నవ్వుతున్న శాంతి రూపం కదలాడి హృదయాలను భారం చేసింది

మనిషి యెన్నో అనుకుంటాడు. భవిష్యత్తు గురించి బంగారు కలలు కంటాడు. ఒక్కోసారి బతుకు మీద ఆశ వదులుకుంటాడు. కాని యెప్పుడేం జరుగుతుందో మాత్రం తెలుసుకోలేదు.

శాంతి మరణం వూహించకుండానే జరిగింది.

వున్నాదస్థితి నుండి బయట పడడనుకున్న మనోహర్ యెవ్వరి ప్రయత్నం లేకుండానే మామూలు మనిషయ్యాడు.

తుది ఘడియలు లెక్క పెడుతున్నదనుకున్న జానకి అనుకోని విధంగా భర్తతోటే ఆపరేషన్ చేయించుకొని పదిహేను రోజులలో ఆరోగ్యవంతురాలయింది.

మనుషులను వింతగారడి చేసే ఈ విధి యెంత గొప్పది! దీన్నెదిరించడం యెవరికి సాధ్యం!


దూరంగా కనిపిస్తున్న నౌబత్‌పహాడ్‌ను విశ్రాంతి మందిరం నుంచి చూస్తూ యేదో మాట్లాడుతున్న జానకి నలాగే చూస్తున్న మనోహర్ "మనిషికి దగ్గరగా వచ్చినంత మనసుకు రాలేక పోయారు." అన్న ఆమె మాట గుర్తొచ్చి నవ్వుకున్నాడు.

ఈనాడు మనసుకు చేరువైనా మనిషికి దూరంగా వుండాల్సిన పరిస్థితి ఆమెది. బ్రతికి బయట పడడమే గొప్ప విషయం. అంతకు మించి తనిప్పుడు కోరేది కూడా యేమీ లేదు.

'విధి మనకింతే రాసి పెట్టాడు.' అంటుంది జానకి.

"జానకీ, చల్లగాలి వీస్తున్నది. లోపలికి వెళ్దాంరా." అంటూ ఆమెను లోపలికి నడిపించుకొచ్చాడు, అక్కడే మరికొన్నాళ్ళు అలాగే వుండాలని అనుకుంటూ...

(అయిపోయింది)



సామెతలకథలు

కాలనేమి జపం

దొంగ జపమని అర్థం చెబుతారు, ఈ పలుకు బడికి.

కాలనేమి మారీచుని కుమారుడు. రావణునకు మిత్రుడు. రామ రావణ యుద్ధంలో, లక్ష్మణుడు మూర్ఛపోయాడు. అతడ్ని బ్రతికించటానికి హనుమంతుడు సంజీవిని తేవటానికి బయలుదేరాడు. అది తెల్సిన రావణుడు కాలనేమిని "హనుమంతుడు సంజీవి కొరకు వెళ్ళుతున్నాడు, అతడ్ని ఏలాగైనా చంప"మని కోరతాడు.

కాలనేమి, స్నేహితునికి సహాయం చేయటానికి మునివేషంతో, హనుమంతుడు వెళ్ళే మార్గంలో జపంచేస్తున్నట్టు కూర్చొంటాడు. అటు వెళ్ళుతున్న హనుమంతుడ్ని పిల్చి "నీవు ఆ చెరువులో స్నానంచేసి వెళ్ళితే, నీకు జయం కల్గుతుంది నీవో కార్యం సఫలం అవుతుంది" అని చెప్పాడు ఆ చెరువులోని మొసళ్ళు హనుమంతుని చంపుతాయని కాలనేమి ఆశ. హనుమంతుడు అతడి మాటలు నమ్మాడు. అతను చూపించిన కొలనుకు స్నానానికి వెళ్ళాడు. అక్కడ మొసళ్ళున్నాయి. కాలనేమి కుతంత్రాన్ని హనుమంతుడు గ్రహించాడు. హనుమంతుడు మొసళ్లను చంపి వాటి దారి





వంటలు

"సార"

కావలసిన వస్తువులు :- పాలు - లీటరు, పంచదార - అరకిలో, యాలకులు - ఆరు, పచ్చమిఠాయి రంగు - కొంచెం, బాదంపప్పు - జీడిపప్పు - నెయ్యి!

తయారు చేయుట :- మొదట పాలను తోడు పెట్టాలి. తరువాత, పాలు తోడుకోకుండానే ఉన్నప్పుడు, కొద్దిగా పుల్లటి వాసన వస్తున్నప్పుడు, ఆ పాలను స్టౌమీద వెడల్పాటి గిన్నెలో పోసి పెట్టి, బాగా కలుపుతూ, ముద్దగ అయేటట్లు ఉడికించాలి. ఒక విధంగా చూస్తే పెరుగునే ఉడకపెట్టినట్లు అవుతుంది. ముద్దగా ఉడికాక, అప్పుడు పంచదార పోసి బాగా కలపాలి. ఆ వేడికి పంచదార పాకంలా అయి, ఆ పాకంలో ఈ ముద్ద ఇంకా బాగా అతి మెత్తగా దూదిలా ఉడికి ఆనక బాగా గట్టిపడుతుంది. అప్పుడు పచ్చరంగు, యాలకుల పొడి, జీడిపప్పు పలుకులు, బాదం పలుకులు వేసి, బాగా కలిపి, కొద్దిగా అడుగంటకుండా ఉండటానికిగాను నెయ్యి పోసి, మరొక్కసారి కలిపి స్టౌమీద నుంచి దింపేయాలి. ఆ తరువాత నెయ్యి రాసిన పళ్లెంలో ఈ పాలను గుమ్మరించి చదును చేసి సీసామూతతో గుండ్రంగా బిళ్ళలు బిళ్ళలుగా నొక్కాలి చక్కగా! అది గట్టిపడ్డాక బిళ్లలు బిళ్లలుగా అవే ఊడి వస్తాయి. ఈ "సార" చాలా రుచిగా ఉండి నిలవ కూడా ఉంటుంది

— జి. రామలక్ష్మి.

సామెతల కథలు

నుండి తప్పించుకుని సంజీవిని కొరకు వెళ్ళాడు.


హనుమంతుడు తిరిగి సంజీవినితో వస్తూండగా, కాలనేమి మరల హనుమంతునికి అడ్డు వచ్చాడు. హనుమంతుడు అతడితో పోరాడి, అతడ్ని చంపి సంజీవిని తీసుకెళ్ళి, లక్ష్మణున్ని బ్రతికించాడు. కాలనేమి తరువాత కంసుడుగా జన్మిస్తాడు.

అలా కాలనేమి పేరుతో వచ్చిందే 'కాలనేమి జపం' అనే పలుకుబడి.

— పద్మావతి గంగాధర్

పరాధీనులు

డా॥ పోతుకూచి వెంకటేశ్వర్లు


gopaal

ఆ ప్రయాణం తప్పని సరే అయింది. తప్పించుకోవటానికి వీల్లేదు. ఇదే అవే మాటేమిటి, ఇల్లాంటివి విన్నా- విన్న సందర్భాలలోనో—

ఆ తాలూకాలో ఏ మారు మూల ప్రాంతంలో పాలక వర్గీయులు, ప్రజా ప్రతినిధులు, వారి అధికారులు, వారి అనుచరులు, వారినే ఆశ్రయించినవారు— వారి అండన బతికేవారు, వారిని బతికించే వారు, ఎవరు- ఎప్పుడు- ఏ ప్రాంతంలో మీటింగు ఏర్పాటు చేసినా రంగారావుకి పిట్టమానం వచ్చేది.

తప్పదు మరి. అతను సివియర్ ఫెలో. అందునా పని చేస్తున్నది తాలూకా లెవెల్లో, మొబైల్ మెడికల్ యూనిట్‌లో—అందునా అన్నిటికీ ఆ ప్రాంతపు అధికారో- తన పై ప్రభుత్వాధికారో రంగారావుకు కబురు పెట్టే వారు. రంగంలోకి దూకమనేవారు. మొదట్లో కొంచెం తొట్రుపాటు చెందేవాడు గాని రాను రాను వాటికి అలవాటు పడి పోయాడు. అందుకే అన్ని వేళలా సిద్ధంగా వుండేందుకు ప్రథమ చికిత్సకు పనికి వచ్చే మందులు పరికరాలతో ఓ కిట్‌ని తయారు చేసి వుంచాడు. ఇదిగాక సందర్భాను సారంగా—అవసరానికి మరికొన్ని మందులు— పరికరాలు- పరివారం—అంతా క్షణాల మీద రెడీ చేసేవాడు.

అయితే ఓ సుగుణం ఏమంటే— తన క్రింద ఓ జీపువుంది డ్రైవరూ వున్నాడు. అందుకే ఏ క్షణంలో ఏ మారు మూలకు చేరాలన్నా కష్టం అనిపించేది కాదు. అక్కడ వసతి ఏర్పాటు చేసినా చేయకపోయినా తన వెహికల్‌లోనే ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నడిపేవాడు—దాంట్లోనే విశ్రాంతి తీసుకునే వాడు- పని ముగిసిన తర్వాత- పనిగట్టుకు వచ్చిన వాళ్ళు- పనికోసం వచ్చినవాళ్ళు- ఏమీ తోచక- ఏమీ పనిలేక మూగినవాళ్ళు — అందరూ వెళ్ళేంతవరకు—రొద సద్దుమణిగే వరకు- దారి సర్దుబాటయ్యేంతవరకు ఆగి— చివరకు తన తిరుగు ప్రయాణానికి సంకల్పించేవాడు.

రాను రాను రామారావు ఉత్సాహం, పనితనం, పట్టుదల, పదిమందికీ సమాధానం చెప్పేతీరు, పదిమందిని మెప్పించే వాక్యాలు, ఇవన్నీ పై ఆఫీసరు నోటీసుకు వెళ్ళిం తర్వాత, ఇలా ప్రయాణాలు దగ్గర ప్రాంతాలవేగాక ఆ జిల్లా మొత్తంమీద ఎక్కడ ఏ మీటింగయినా, ఏ ప్రజాప్రతి నిధి వచ్చినా రామారావు ఫాలో అవటం జరిగేది.

అయినా రామారావు ఏం బాధపడేవాడు గాదు. సంతోషంగా తన సిబ్బందితో మందులతో అవసరమున్న చోటల్లా అవసరా లకు ఆదుకునేవాడు

ఇవాళ నరసారావుపేట దగ్గర ఓ పల్లెలో పేరు మోసిన ప్రజాప్రతినిధి మీటింగ్. దగ్గర్లో నరసారావుపేట వున్నా, అక్కడ తాలూకా వైద్యశాల వున్నా, అనుభవజ్ఞుడు గదా అన్నీ అందగా వుంటా డని రామారావునే పిలవటం జరిగింది.

సాయంకాలం అన్నీ సిద్ధం చేసుకుని మీటింగు సాయంత్రం అయినా తీరుబడిగా ఉదయాన్నే స్పాట్‌కి చేరి, ప్రజాప్రతి నిధులు ఏ టైమ్‌కి వచ్చేది, మీటింగ్ స్పాట్, సీఎం నుంచి స్టేజిమీదకు వచ్చేది, మీటింగువరకూ, మీటింగు టైమ్ వరకు వాళ్ళు విశ్రాంతి తీసుకునేది, అన్నీ పరిశీలించి, ఆరోగ్యానికి ఏమిటని, అక్కడ రెడ్ క్రాస్ ఎంబ్లమ్ పెట్టి తను సిద్ధం అని తెలియజేశాడు.

అంతా అనుకున్నట్లుగా అనుకున్న దాని కన్నా ఆలస్యంగా మహానీయులు రావటం, మామూలు స్వాగతం, వాగ్దానాలు, కోలాహలం అంతా ముగిసేటప్పటికి రాత్రి తొమ్మిది గంటలయింది.

అన్నీ సర్దుకుని తిరుగు ప్రయాణం మొదలెట్టారు. డ్రైవరు కదిలించాడు. అందుకే మరో రెండు గంటల్లో గుంటూరు చేరుకోవచ్చునని ధైర్యంగా సీట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు రా... వేగం పుంజుకుంది. ఎన్నో బండ్లను ఓవర్ టేక్ చేస్తూ అరవై తొంభైల వేగంతో నడుస్తున్న బండి సత్తెనపల్లి పొలిమేర్లలోకి వచ్చేసరికి సడన్‌గా ఇంజన్ ఆగిపోయింది.

అయితే డ్రైవర్ చెట్ల కాబట్టి జాగ్రత్తగా బండిని ప్రక్కకి లాగి బ్రేకు వేసి ఆపు చేశాడు. క్రిందకు దిగాడు. బోయ్‌నెట్ ఎత్తి తనిఖీ చేశాడు. పెట్రోలు చూశాడు. ట్యాంక్‌లో పెట్రోలు కొలిచాడు. మరెన్నో ప్రయత్నాలు చేశాడు. అయినా బండి మొండికేసింది మొరాయించి నిల్చింది.

చెమటలు తుడుచుకుంటూ చెప్పలేక చెప్పలేక చెప్పాడు డ్రైవర్. "అయ్యా లోపం ఏమిటో అంతుపట్టడంలేదు. మీకా పొద్దు పోతోంది. మీరు ఇరకాటంలో చిక్కు కుంటారు. అందుకని ఎలాగూ సత్తెనపల్లి పొలిమేరల్లోకి వచ్చాంగనుక ఓ రిక్షామీద బస్ స్టాండుకు వెళ్ళి ఏ ఆర్. టి. సి బస్సులోనో పెందలకడే గుంటూరు చేరుకోండి. నేను నెమ్మదిగా రిక్షా నెట్టించుకు పోయో, మెకానిక్‌ని పిల్చి బాగు చేయించుకుని సాధ్యమైనంత త్వరగా బండి తెస్తా" చేతులు నలుపుతూ నీళ్లు నములుతూ అన్నాడు డ్రైవర్

పిపం అతను మూర్తం ఏంచేస్తాడు: యిలా జరగటం యిదే మొదటిసారి. ఏం చేయటానికి తోచలా. ఓ విధంగా డ్రైవర్ చెప్పిందే మంచిదనిపించింది. బండీ తిప్పటికి రడీ అవుతుందో.

అందుకే తటపటాయిస్తూ "సరే అవసరానికి యీ వంద వుంచు. అవసరమైతే ఏదన్నా పార్ట్సు వేయించాలంటే వేయించు. ఓచర్ తీసుకో. సాధ్యమైనంత త్వరగా వచ్చెయి" అంటుండగానే అటుగా పోతున్న రిక్షాను పిలిచి డాక్టర్ చేతిలోని డబ్బు భద్రంగా పుచ్చుకుని "అయ్యగార్ని బస్స్టాండు దగ్గర దింపు" అంటూ మంచి వాడు కాబట్టి రిక్షా ఏర్పాటు చేసాడు డ్రైవర్.

ఆలోచనలతో బస్స్టాండు చేరిన రామారావుకు మరో ఆలోచన వచ్చింది. తన చెల్లెలు వుంటున్నది ఆ వూళ్ళోనే. తిన్నెసార్లు రమ్మనమని గొడవచేసారు. ముఖ్యంగా వాళ్ళబ్బాయి, తన యీడువాడు అయిన శాయి. అందుకే వెంటనే ఆ విద్రమ్మచెప్పి అక్కడకు పదమన్నాడు రిక్షా వాడ్ని.

రామారావుని చూచి వాళ్ళింట్లో వింతగానో సంతోషించారు. అయితే బండీ ట్రబుల్ యిచ్చినందుకు విచారించినా, ఆ విధంగానైనా వాళ్ళ యింటికి వచ్చాడని ఆనందించారు.

మాటా మంతీ అయిన తర్వాత, సష్టుగా భోజనం ముగించి తమలపాకులు దట్టించిన పిదట శాయి ప్రోత్సాహం మీద సెకండ్ షో సినిమాకు బయలుదేరారు యిద్దరూను.

పరాధీనులు

అయితే హాలు చేరుకున్న రామారావు చెరువు గట్టున పడ్డ చేపవలె గింజు కున్నాడు. కారణం తన జీపు అక్కడ పార్క్ చేసి వుండటమే! అయితే డ్రైవర్ కనబడలా, కారణం తెలుసుకోవటానికి. ఇంతలో టిక్కెట్లు తీసుకువచ్చి శాయి "పిక్చర్ స్టార్ట్ అయింది-నడు త్వరగా-" అనటంతో యాంత్రికంగా హాల్లోకి జొరబడ్డారు. అప్పటికే లైట్లు ఆరిపోయినాయి. టైటిల్స్ పడుతున్నాయి. మసక చీకటిలో వెనుక వరుసలోవున్న రెండు కుర్చీల్లో కూలబడ్డారు.

పిక్చరుకన్నా సమ వయస్కులు కాబట్టి వాళ్ళు ముచ్చట్లు చెప్పుకుంటున్నారు.

అయితే యింతలో ముందు వరుసలోని వాడి గొంతు పరిచయమైనదిలా అనిపించింది. ఓ చెవి అటు పడేశాడు రామారావు.

"చాలా కాలానికి నీతో కల్సి కాలక్షేపం చేయటం పడిందిరా."

"అయినా చెప్పా పెట్టకుండా యిలా అకస్మాత్తుగా వూడిపడ్డావేమిటి?"

"యిది అన్ ఎక్స్పెక్టెడ్ (తలవని తలంపు). నర్సారావుపేటలో జరిగే మీటింగు దగ్గిర డ్యూటీ పడింది. తిరిగి వస్తున్న నాకు నిన్ను చూడాలనిపించింది. నీతో యీ రాత్రి గడపాలనిపించింది అందుకని..."

యీసారి స్పష్టంగా అర్థం అయింది-అది తన డ్రైవర్ గొంతు.

"మరి బర్ని నీలా బ్రేక్ చేసావ్?" మిత్రుని గొంతు.

"ఏంచేయను, మా ఆఫీసరు మొండి ఘటం. స్నేహితుడ్ని చూడటానికి అంటే వినేరకం కాదు. అందుకే బండి తిక్కేం దగ్గర్నుంచి ఆలోచిస్తూనేవున్నా. అఖరుకు ఓ ప్లాను వేసా. యింజన్ ఫెయిల్యూర్ అని వూరి పొలిమేర్లో బండీని ఆపి వాడ్ని ఆర్. టి. సి. బస్సులో గుంటూరు పొమ్మన్నా..."

"అదేమిటి బండీ ఫెయిల్యూర్ ఏమిటి-నువ్వు బండి వేసుకునే వచ్చావుగా?"

"అదే మరి మన గొప్పతనం."

"అంటే!"

"యింజన్ ఫెయిల్యూర్ లేదు, వల్లకాడు లేదు. బండి వేగంగా వడుస్తోంది. మా డాక్టరు బాబు విశ్రాంతిగా వెనక్కు వాలి వున్నాడు. రెప్పపాటులో గేర్ న్యూట్రల్ చేసి యింజన్ స్విచ్ ఆఫ్ చేసా. బండి వేగం తగ్గటం మొదలెట్టేటప్పటికి కంగారుగా ముందుకు వంగాడు, జీపు గురించి-డ్రైవింగ్ గురించి ఏమాత్రం తెలియని మా డాక్టర్. అంతే బండీ ఫెయిల్యూర్ అంటూ వింతో చాకచక్యంగా ఆపినట్లు జీపును సైడుకు తీసి బ్రేక్ వేసి నిలుపుచేసా. లేని పోని తతంగంతో ఓ పావుగంట గడిపి, అఖరికి వాడ్ని అటు పంపించి, ప్రక్కనే వున్న కాలువలో చేతులు, మొహం కడుక్కుని యింజన్ ఆన్ చేసి జీపును వడుపుకు చక్కా వచ్చేసా..." వింతో ఎడ్వెంచరస్‌గా చెబుతుంటే మరెంతో శ్రద్ధగా వింటున్నాడు మిత్రుడు.


యింటర్వెల్‌కి కొంచెం ముందే బయటకు వచ్చి తిరిగి ఆట ప్రారంభం అయిన తర్వాత హాల్లోకి అడుగు పెట్టాడు-అయితే మౌనంగా సినిమా చూసి గ్రూప్ ఫొటో [సినిమా చివరిలో] వస్తుండగా శాయితో కలిసి బయటకు వచ్చి జీపుముందు నిల్చున్నాడు రామారావు.

హైలా వచ్చీసులా సినిమా చూసి, హుషారుగా సిగరెట్ దమ్ము లాగుతూ జీపు డోరుపై చెయ్యివేసిన డ్రైవర్, కదలిక లేకుండా, బొమ్మలా నిల్చుండి పోయాడు.

ఓపిక కూడగట్టుకుని, నోరు పెగుల్చుకుని, చలనం తెచ్చుకుని డాక్టర్ని సమీపించి "మీరు-మీరూ..."

"బండీ నీలా బాగుపడిందిరా?"

"అదే నెట్టించుకుని... మెకానిక్..తోయించుకుని...యింజను..." మాటలు



కరువైపోయాయి. ముచ్చెమటలు పోసాయి.

'వెధవాయ్! వుద్యోగంలో వుండదల్చుకోలేదా? నాకే ఠోకరా యిద్దామనుకున్నావా? యింజన్ ఆఫ్ చేసి, యింజన్ ఫెయిల్యూర్ అంటావా?" హుంకరించాడు డాక్టర్ రామారావు

"ప్రభో! క్షమించండి! నన్ను రక్షించండి. యీసారికి కాపాడండి. తప్పిపోయింది. బుద్ధి గడ్డి తిని- యీ తప్పు కాయండి. యిక ముందెప్పుడు యిలా చేయను..." అంటూ కుప్పలా డాక్టర్ పాదాల వద్ద పడ్డాడు.

వారఫలం

16-11-1979 శుక్రవారం మొదలు
22-11-1979 గురువారం వరకు

మేషం : రవిగ్రహం, మీ రాశికి షష్ఠస్థితి, కన్యారాశి ప్రవేశం. అనేకపనులు, సక్రమంగా నెరవేరతాయి. వ్యాపారం మిక్కిలి లాభదాయకంగా ఉంటుంది. కొన్ని నెలలుగా పన్నుకలలు, వాస్తవమవుతాయి. మీరు ప్రతిపక్షులు క్షమించబడుతాయి. ఆర్థికంగా లాభదాయకం. స్త్రీలకు, సాహసించి కృషిచేస్తే ద్రవ్యాదాయమున్నది.

వృషభం : లాభం, ధైర్యం, సాంఘిక కృషి, మన్నన, గౌరవం లభించే కార్యాలలో మీ రాశికి విజయకాలం. అర్థాష్టమ గ్రహం, ఆరోగ్యదీక్ష, మీకు ఉపకరింపవు. వారంలో ఒకటి రెండు దినాలైనా, అనారోగ్యతతో బాధపడక తప్పదు. దూర బంధువులతో వాద ప్రతివాదాలుంటాయి. భూ సంబంధంగా వాగ్వివాదాలు ఉండగలవు. ఉద్యోగ విషయంలో సామాన్య ఫలమే. స్త్రీలకు, ఉత్సాహ ఫలప్రదమైన వారం.

మిథునం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. చాలమంది, రక్తపుపోటునకుగురి కావలసి వస్తుంది. చాలకాలంగా వివాదగ్రస్తంగా నిలిచిన భూసంబంధ విషయం మీకు అనుకూలంగా పరిణమింపగలవారం. కొందరకు ప్రయాణం చేయవలసి రావటం, అందు మూలాన ఆర్థికంగా మేలు చేకూరుతుంది. స్త్రీలకు, చాలమందికి శుభకార్యాలలో పాల్గొంటారు.

కర్కాటకం : వారమంత లలిత కళా ప్రావీణ్యత గలవారికీ, రచనా వ్యాసంగంలో ప్రావీణ్యం చూపేవారికీ, చిత్రరంగానుభవంగలవారికీ, ఆర్థికంగా బాగుంటుంది, నూతనావకాశాలు లభించే వీలున్నది. చాలమందికి నూతన వ్యక్తులతో పరిచయ భాగ్యం ఏర్పడే అవకాశమున్నది. స్త్రీలకు, వృత్తి ఉద్యోగాలలో గౌరవ మభిస్తుంచే వారం.

సింహం : ఆర్థికంగా ప్రశాంతత చిక్కేవారం. సంఘంలో మీకు గౌరవ మభిస్తుంది. వాదోపవాదాలు కృషిచేస్తే, లాభం పొందదగిన వారం. పర్వత-లాభం చాలమందికి సమకూరేవారం. జాయింటు వ్యాపారాలు, స్థిరాస్తి సంబంధ వ్యవహారాలు బాగుండేవారం. సర్వ కార్యానుకూలత చెప్పవచ్చునుగాని ఆరోగ్యం మాత్రం చూచుకోవలసినవారం. స్త్రీలకు, ఆస్తికి సంబంధించిన వ్యవహారాలు బాగుంటాయి.

కన్య : ఈవారం, ఈ రాశిలో జన్మించిన అవివాహితులకు, వివాహ ప్రయత్నానుకూలత సమకూడుతుంది. ఈ విషయం చాలమందికి చెప్పవచ్చు. చిత్తా నక్షత్ర జాతకులకు, నిరుద్యోగులకు, ఉద్యోగాలు సంభవింపవచ్చు. మిత్ర సహాయం చాలమందికి సంభవం. స్త్రీలకు, ఋతు పీడ, అధిక వ్యయం సంభవం.

తుల : చాలమంది దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. వ్యాపారం బాగుంటుందని చెప్పటానికి అనుకూలమైన గ్రహానుకూలత గలదు. ముందువెనుకలు ఆలోచించిన పనులు సుఖంగా నెరవేరుతాయి. ద్రవ్య సముపార్జనకు అనుకూలం. మిత్రులలో, అప్తులలో, ఆత్మీయులలో సఖ్యపడటం, అందువలన మీకు అనుకూలత ఏర్పడుతుంది. స్త్రీలకు, సాహిత్య రంగంలో ప్రఖ్యాతి ఏర్పడుతుంది. 21 త. సర్వత్రా మీకు లాభదాయకం.

వృశ్చికం : నెరవేరక నిలిచిన పనులకు మీకు ఒకదారి ఏర్పడుతుంది. మాటకు గౌరవం, మన్నన సమకూడే వారం. ఏదో ఒక పెద్ద ప్రణాళికను అమలు జరుపుటను గూర్చి, ఆలోచనలో పడుతారు. అందుకు అనుకూల గ్రహస్థితి సమకూడుతుంది. ఆర్థికంగా మీకు లాభదాయకమైనవారం. ప్రయాణానుకూలంగా ఏర్పడే అవకాశమున్నదిగాని, వాయిదా వేయటం మేలు. స్త్రీలకు, ఉద్యోగంలో నూతనావకాశాలుంటాయి.

ధనుస్సు : కృషిచేయండి. వ్యాపారం బాగా అనుకూలించే పంటే ఫలితంను క్షణదానికి అనుకూలమైనవారం. సాహిత్య రంగంలో మంచి ఖ్యాతి లభించే అవకాశమున్నది. పత్రిక, ఫిల్మ్, నాటక రంగాలలోగాని, రచనా వ్యాసంగంలోగాని, రంగు వస్తువులు వ్యాపారంచేసేవారికీగాని, సర్వత్రా లాభదాయకమైనవారం. అప్తమిత్రుల వాక్యాలు మాత్రమే నమ్మండి. మేలు. స్త్రీలకు, ఉద్యోగ వృత్తులలో సదవకాశాలుంటాయి.

మకరం : మీకు, ఇకనుండి ఆరోగ్యం తృప్తికరంగా ఉండుటకు అనుకూల గ్రహస్థితిలో అనుకూల్యత ప్రాప్తించనున్నది. చాలమంది, ఈ రాశివారు, మక్కువపడిన ఆభరణాలు, వస్త్రాలు కొనుగోలుచేసే అవకాశమున్నది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు, మిత్రులతో మాటపట్టింపులు రావటం, ఋణదాతల వత్తిడి సంభవించటం జరుగుతుంది. స్త్రీలకు, వాన్ని విధాలా లాభదాయకం, కృషిబాగాచేసేవారం.

కుంభం : మీకు, హాయి, ఆనందం, ఉత్సాహాలు, క్షమించగలవారం. కృషితో నాస్తి దుర్భిక్షమ్ అని గ్రహించుటకు అనేకములైన అవకాశాలు సంభవిస్తాయి. పొరుగువార్లనుండి సంతోషకరమైన వార్తలు వినటమో, మిత్రుల

ద్వారా వార్త మీకు సంతృప్తిదాయకమైనది, మీ సాహిత్య కృషి రాణిస్తుంది మీరుచేసే ప్రయత్నలోపం చేయకండి, వ్యవహార విజయం కొని రాబడటమో సంతోషం స్త్రీలకు, సంప్రే ప్రతి ఏపీ రాణించె అవకాశముంటుంది. పెద్ద గలదు స్త్రీలకు, అన్ని విధాలా యోగ్యత్వము ప్రదాయకమైనవారం వలన, సులువుగ, మీకు ఉత్సాహ జనకంగా మైన వారం

మీనం : గత రెండు మూడు వారాలనివ్వా, ముఖ్య కార్యాలు నెరవేరె అవకాశముల్లా. — విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

హైదరాబాద్ నోట్ బుక్

—తిరుమల రామచంద్ర

డాక్టర్ సదానంద :

తెలుగువారు పొందుతున్న ప్రగతిని తలచు కుంటున్నప్పుడు మనస్సు ఆనందంతో పొంగుతుంది, కాని వారి మేధ మన దేశానికి వినియోగ పడడంలేదే, మన ప్రభుత్వం అలాంటి మేధావులను చేజేతులా పోగొట్టుకుంటున్నదే అని అను కున్నప్పుడు మనస్సు విషాదంతో కుంగిపోతుంది. ఇలాంటి ఆనంద విషాదాల సంఘర్షణే కలిగింది ఇటీవల మహామేధావి శ్రీ కుంటిమద్ది సదానందను చూచినప్పుడు "ఆకార సదృశ ప్రజ్ఞః, ప్రజ్ఞయా సదృశాగమః" అన్న కాళి దాసు సూక్తికి ఉదాహరణప్రాయమైనవారు కుంటిమద్ది సదానంద. పుష్టిగా, అందంగా, సరదాగా కన్పడే యువకుడు. సుప్రసిద్ధ విద్వత్కవి. అనంతపురం వాస్తవ్యులు శ్రీ కుంటిమద్ది శేషశర్మ పుత్ర రత్నాలలో ఒకరు సదానంద. ఆయన లోహశాస్త్రంలో నిష్ణాతుడు, లోహాలను ముక్కలుగాను, కరిగించేను చేసే పద్ధతిలో ప్రత్యేక పరిశోధన జరిపారు. ఏ పదార్థానికైనా బలం ఎందుకు వస్తుంది? బలం, బరువు నిష్పత్తి ఎంత ఉండాలి? క్రాక్ ఫారం కావాలంటే ఎంత ఎనర్జీ కావాలి? అది దేనిమీద ఆధారపడింది? పెర్ఫ్ మీదనా? లోహగుణాల మీదనా? లోహాన్ని పగలగొట్టడానికి ఎంత ఎనర్జీ వినియోగించాలి? లోహం బలాబలాలు, గుణ దోషాలు ఎలా తెలుసుకోవాలి? ఇదీ ఆయన పరిశోధన.

ఇటీవల ఆయన విమానంలోని ఇంజన్లు ఉన్న ట్యూబుల్లోని నస్సుకువాడే లోహం గట్టితనాన్ని గురించి రెండు మూడేళ్లపాటు పరిశోధన చేశారు. విక్రమ్ మిశ్రమ లోహంపైన ఆయన దృష్టి ప్రసరించింది. లోహంలో పీలికలు ఎలా కలుగుతాయనే విషయంపై క్రొత్త సిద్ధాంతం ప్రతిపాదించి ఖ్యాతిని పొందారు. సదానంద బెంగుళూరులో బి. టెక్ పట్టం మెటలర్జీలో పొందిన తర్వాత కాన్సాస్‌లోను, పిట్స్‌బర్గులోను పరిశోధనలు జరిపి పి. హెచ్. డి. పొందారు. మేరీల్యాండులో పోస్టు డక్టరేట్ పరిశోధన జరిపి మూడేళ్లు ప్రొఫెసర్‌గా పని చేసి, ప్రస్తుతం అమెరికా ఫెడరల్ ప్రభుత్వంలో ఉన్నత ద్యోగితో పి. హెచ్. డి. తర్వాతి యాభయి పరిశోధన పత్రాలు సిద్ధపరచి, బహుమతులు పొందారు. ప్రస్తుతం ఆయన నెలసరి జీతం మన రూపాయల్లో దాదాపు 30 వేలు. "మీ మేధంతా విదేశాలకే వినియోగపడుతున్నదే, మన దేశంలో మీ పరిశోధనకు అవకాశం లేదా?" ప్రశ్నించాను. "ఇక్కడ, విదేశాలలో ఉన్నంత ప్రోత్సాహం లేదు. పరికరాలు లేవు. అవకాశాలూ చాలా తక్కువ. అందువల్ల చేసేదానికన్నా కుంటుపడుతుంది. గుర్రాన్నికట్టి, లాడంకులోగి, గుర్రపు సాలలో పూరికే కట్టివేసుకనే మనస్తత్వం మనది." అని ఆయన విచారం ప్రకటించారు. "ఇంత పన్నా, అక్కడ రంగుభేదం లేదా? తక్కువగా చూడరా మిమ్మల్ని?" అనడిగాను, "మేధావుల స్థాయిలో వర్ణభేదం లేదు, అందులోను విజ్ఞాన శాస్త్ర రంగంలో అసలే లేదు. నా సహచరులకుగాని, నా పై అధికారికిగాని, నేను భారతీయుడిననే స్పృహే లేదు." అన్నారు ఆయన. సదానంద సతీమణి శ్రీమతి మృణాళిని బి. ఎస్. సి, బి. ఇడి. పట్టభద్ర, భరతనాట్య శాస్త్రంలోను ప్రవీణ. అమెరికన్లకు భరత నాట్యం నేర్పిస్తారు.



డాక్టర్ భగవంతం సూచన :

సుప్రసిద్ధ విజ్ఞానశాస్త్రవేత్త డాక్టర్ సూరి భగవంతం రాష్ట్ర సైన్స్ అకాడెమీ మహాసభకు అక్టోబర్ 13న ప్రారంభోపన్యాసం జరుపుతూ, గ్రామ ప్రాంతాలలో ఉన్న అధిక సంఖ్యాకుల సంక్షేమం ప్రసక్తి లేకుండా, పట్టణ ప్రాంతంలో నివసిస్తున్న స్వల్ప సంఖ్యాకులకు మాత్రమే ఉపయోగించే వైజ్ఞానిక సాంకేతికాభివృద్ధి హానికరమని సూచించారు. ఆధునిక విజ్ఞానం ప్రజలందరి సంక్షేమానికి తోడ్పడడానికి వివిధ రంగాలలో తీవ్రమైన మార్పులు జరగడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు. విజ్ఞాన శాస్త్ర పరిశోధన ఫలితాలు ప్రజలలోని సహజ కౌశలం నశించిపోయేట్లు చేయరాదని ఆయన హెచ్చరించారు.

ఉపశ్రుతి :

పూర్వ జన్మలు నమ్ముతారా మీరు? అని ప్రశ్నించాను ఒక పండితులవారిని. నమ్ము తాను అన్నారు ఆయన. అయితే, బస్సు పుట్ బోర్డులపై నిలబడి ప్రయాణించేవారు పూర్వజన్మలో ఏమై ఉంటారు— అని అడిగాను. పాపం తెల్లబోయారు ఆయన! మా మాటలు వింటున్న ఒక విద్యార్థిని సుషమ అన్నది కదా— జయ విజయులు శాపవశంతో హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా, రావణ కుంభకర్ణులుగా, శిశుపాల దంతవక్త్రులుగా జన్మించారట గదా, ఈ యుగంలో బస్సుల ద్వార పాలకులుగా పుట్టారనుకుంటాను. ఏమంటారు?—అన్నది.



ధర్మపథం — మాతృసేవ — బులుసు వెంకటరమణయ్య

పుండరీకుడు గొప్ప విష్ణు భక్తుడు. ఆయన పండరీపురంలోని పాండురంగడినే సదా ధ్యానిస్తూ ఉండేవాడు. అయినా అతనికి మాతృభక్తి యెక్కువ. "న మాతుః పరదైవతం" అని తల్లికంటే గొప్పదైన దైవం లేదని అతడు భావించి తల్లిదండ్రుల సేవనే చేస్తూ ఉండేవాడు.

ఇప్పటి కాలంలో కొందరు భక్తులు దేవాలయాలకు పోతూ, గుళ్లకు ప్రదక్షిణాలు చేస్తూ, దేవతలను పూజిస్తూ భక్తాగ్రగణ్యులమని చెప్పుకొంటూ ఉంటారు. ఇంట్లోవున్న తల్లిదండ్రులు శిలా ప్రమపడుతూ ఉన్నా, వారి సంగతిని గమనించి, వారికి వార్ధక్యంలో చేయవలసిన పదుపాయాలు చెయ్యక, కొంత అలక్ష్యభావంతో ఉండడం కనిపిస్తుంది. అట్టివారు నిజమైన భక్తులని చెప్పలేం. దేవుని సేవకంటే తల్లిదండ్రులను సేవించడమే ముఖ్యమని భావించేవాడే సరియైన భక్తుడు.

పుండరీకుడు అట్టి భక్తుల కోవకు చెందిన వాడు—ఆ కోవకు చెందడమే కాదు—అట్టి భక్తులలో ముఖ్యుడని చెప్పవలసి ఉన్నది.

ఒకప్పుడు అతడు, అనారోగ్యంతో మంచంమీద పడి ఉన్న తల్లికి సేవ చేస్తూ, ఆమె శ్రమ తగ్గడానికి ఆమె కాళ్ళు పిసుకుతూ ఉన్నాడు. అలా తల్లి సేవ చేస్తూ ఉన్నా అతని మనస్సు మాత్రం తన యిష్టదేవత అయిన పండరి ధుని పైనే ఉన్నది. మనస్సులో ఆ దేవుని గురించిన స్తోత్రాన్ని మననం చేసుకుంటూ ఉన్నాడు.

అట్టి స్థితిలో అతని భక్తికి మెచ్చి ఆ దేవుడే అతని యెదుట ప్రత్యక్షమయినాడు. అతనిని చూడగానే పుండరీకునికి దిగ్భ్రాంతి కలిగినది. వెంటనే ఆయనను సేవించాలనే సంకల్పం కలిగింది కాని, చేస్తున్న తాను చేస్తున్న మాతృసేవను గురించి ఆలోచన కలిగింది. అప్పుడా భక్తుడు "స్వామీ! నీ దర్శనంవల్ల నా జన్మ కృతార్థమయింది. ఇప్పుడు నేను నా మాతృ సేవలో నిమగ్నుడనయి ఉన్నాను. కొంచెం సేపటిలో ఆ సేవ ముగిసిపోతుంది. తర్వాత నీ సేవకు పూనుకుంటాను. అంతవరకూ నీవీ ఆసనంపై కూర్చుని ఉండు" అని ఒక పెద్ద ఇటుకను తెచ్చి, దాని మీద కూర్చోపెట్టాడు. అతని మాతృభక్తికి పరమానంద భరితుడైన ఆ దేవుడు భక్తునికి స్వాధీనుడయి ఆ యిటుకపై కూర్చున్నాడు. ఆ క్షేత్రం మహారాష్ట్రంలోనిది. ఆ భాషననుసరించి ఇటుక విఠల్ దానిపై ఆసీనుడైన పాండురంగడు విఠల్ దేవుడయినాడు.

భగవత్సేవకంటే మాతృసేవయే ముఖ్యమైనది. ఈ విషయాన్ని భగవంతుడు కూడా ఒప్పుకుంటాడు. భగవంతుణ్ణి సేవించకున్నా, మాతృసేవ చేసినట్లయితే—ఆ సేవచేసిన మానవుని జన్మ ధన్యమవుతుంది.

బలహీన వర్గాల సేవలో పంజాబ్ నేషనల్ బ్యాంక్

గ్రామీణాభివృద్ధి లఘు పరిశ్రమలు, స్వయం ఉపాధి పథకాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ డి ఆర్ ఐ. పథకం క్రింద జూన్ 30కి 92 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభ్యున్నతి సాధించింది. వ్యవసాయ రంగానికి యిచ్చిన అడ్వాన్స్‌లలో చాలాభాగం సన్నకారు రైతులకే కేటాయించింది. ఆర్థికమంత్రి సూచనమేరకు మధ్యతరహా పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింప జేసినట్లు బ్యాంక్ అదనపు జనరల్ మేనేజరు శ్రీ కె. సి. మెహ్రా తెలియజేశారు.

చెన్నపురి ఆంధ్ర మహాసభ కొత్త కార్యవర్గం

మదరాసులోని ఆంధ్ర కేసరి ప్రకాశం భవనంలో అక్టోబరు 15న జరిగిన చెన్నపురి ఆంధ్ర మహాసభ సర్వసభ్య సమావేశంలో 1979–80 సంవత్సరానికి నూతన కార్య నిర్వాహక వర్గం ఎన్నిక జరిగింది.

అధ్యక్షులుగా శ్రీ జె. వి. సోమయాజులు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు పి. వెంకటస్వామి, వి.ఎస్.ఎస్. మణి, వి. దేవరాజులునాయుడు, పి. రమణయ్య (రాజా). గౌరవ కార్యదర్శులుగా శ్రీమతి వి. కమలాదేవి, శ్రీ వి. గోపాలకృష్ణ, గౌరవ కోశాధికారిగా శ్రీ ఎం. డి. బాలకృష్ణ గార్లు ఎన్నికైనారు.

అవీ...ఇవీ...అన్నీ



3 వేల మంది తెలుగు వారున్న నాగపూర్‌లో వారి ఉత్సాహంకోసం కట్టబడిన డ్రామా క్లబ్ జూబిలీ హాలుకు సెప్టెంబరు చివరివారంలో ఆం.ప్ర. ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి శంకుస్థాపనోత్సవం చేశారు. ఆ సందర్భంగా వేసిన నాటకం "తులసితీర్థం"లో ఒక దృశ్యం. ఇందులో శ్రీ పి.టి.బి.ఎస్. చారి, శ్రీమతి ప్రమీలా నగరాజారావు, శ్రీ త్రిమూర్తి ఉన్నారు.

ఉత్తరాలు

దీపావళి సంచిక

[26 10 79] దీపావళిసంచిక సర్వాంగసుందరంగా వచ్చి, మా చేతుల్లో వాలింది బహుమతి పొందిన మూడు కథలు ఒకదానికి ఒకటి పోటీ పడినట్లుండి, ఏ కథకు ప్రథమస్థానం ఇవ్వాలో తెలియకున్నది ఈ వారమే ప్రారంభమైన సుదూర తీరాలు సీరియల్ ఇంటరెస్టుగా మొదలైంది చివరకు మమ్మల్ని ఏ సుదూర తీరాలకు తీసుకువెళుతుందో నని ఆసక్తిగా వుంది

టి కమలాకరప్రసాద్ (హితపేట)

* * *

26 10 79 నాటి దీపావళి సంచిక ఆంధ్రసచిత్ర వారపత్రిక ముఖచిత్రం నరకాసురవధ కై శేషగిరి రావుగార్కి ప్రశంసపూర్వకంగా అభినందనలు తెలుప గలరు బహుమతిపొందిన కథలు అన్నిఒకదానితో ఒకటి పోటీగావున్నట్లున్నవి బహుమతికి అర్హతగల కథ లనుఅణిముత్యాల్లాంటివ్రాసినవాటిదగ్గరగా వున్న కథలను ఎన్నుకున్నందుకు ఎడిటర్‌గార్కి నమస్కృతులు ప్రేమపాశం మంచి సస్పెన్స్ దగ్గర వదలి పెట్టారు సుదూర తీరాలు ప్రారంభంలోనే మమ్మల్ని ఉత్తేజితులను చేసింది కార్టూన్లన్నీ కడుపుబ్బ నవ్వించాయి

వై. హేమసుందర్‌రావు, హిమబిందు [డోర్నకల్]

* * *

నరకాసురవధ ముఖచిత్రం పత్రికకుకొత్తఅందా న్నిచ్చింది ఈవారం ప్రారంభం అయిన సీరియల్ సుదూర తీరాలు మొదట్లోనే ఆకర్షించింది

బహుమతి పొందిన కథలు చదివాము. మాంచాలు గానే ఉన్నాయి

కార్టూనిస్టులతోరణం లోని కార్టూన్లు అన్నీ బాగా పేలాయి

సినిమా విశేషాలు బాగున్నాయి ప్రేమపాశం సీరియల్ ఇంటరెస్టింగ్‌గా సాగుతోంది

దుబ్బా—దుబ్బా దీపావళి కవితబాగుంది

యు. యు. ఉరుకుందు [ఎమ్మిగనూరు]

* * *

26 10 79 నాటి ఆంధ్రసచిత్రవారపత్రికలో నరకాసురుని వధ రంగుల ముఖచిత్రం చూడ మనోహరంగా, ఆకర్షణీయకరంగా నున్నది

మీరు ప్రచురించిన దీపావళి కార్టూనులు లక్ష్మి కడుపు చెక్కలైయ్యేటట్లు చాలాసేపు నవ్వించినాయి.

రాజేశ్వరి, రాధ, శుభలక్ష్మి, నరసమ్మ, పుష్ప, నర్మద, శ్రీదేవి (ఖర్గపూర్)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna


మీరు అందమయిన
దుస్తులు ధరిస్తే చాలా?
మీ ముఖ సౌందర్యాన్నీ
పెంపొందించుకోవాలి!
మీ ముఖం అందంగా
వుండడానికి... పాండ్స్ ఫేస్ పౌడర్
మృదుత్వమే కారణం.
అది మీ ముఖానికి మృదుత్వంతో
అనమానమయిన కళనీ తీసుకు
వస్తుంది. ఆ కళ అలాగే
వుంటుంది. గంటల తరబడి...
గంటల తరబడి...
FACE POWDER
Pond's
FACE POWDER
పాండ్స్ ఫేస్ పౌడర్
అనుపమ ముఖసౌందర్యానికి అద్వితీయమయినది
Pond's
CP-1462


స్త్రీ మనోభావాలకు
అందమైన
భాషలు
ఎన్నెన్నో.
అందులో
విమల్
ఒకటి!
VIMAL®
A RELIANCE PRODUCT
100% పోలియస్టర్ చీరలు